అంతర్జాతీయ తెలుగు మాసపత్రిక

సంపాదకుడు: కె.వి.గోవిందరావు



అంతర్జాతీయ తెలుగు సచిత్ర మాసపత్రిక

జూన్ 1989

సంపాదకవర్గం

సంపాదకుడు

లయన్ **కె.వి.గోవిందరావు** బి.ఏ.,ఎల్.ఎల్.బి.

గౌరవ సహాయ సంపాదకులు

టి.ఎల్.ఎన్.రావు బి.ఎస్‌సి.

వి.బాలకుమార్ ఎమ్.ఏ.,బి.ఎల్.

సభ్యులు

కె.వి.ఎస్. శరత్‌బాబు బి.ఏ. బికాం బి.ఎల్.


కె.వి.ఎస్. విజయకుమార్ బికాం.

కె.రత్నకుమారి

చందా వివరాలు

జీవిత చందా.	రూ.350/-
3 సంవత్సరాల చందా.	రూ.85/-
సంవత్సర చందా.	రూ.30/-
ఎయిర్ మెయిల్ (1 సం॥)	రూ.125/-
సీ మెయిల్ (1 సం॥)	రూ.70/-

చందా పంపవలసిన చిరునామా



9, దేశికారోడ్, మైలాపూర్, మద్రాస్-600004

ఫోన్ : 73327

తెలుగు విస్‌డమ్‌కు ఇది ఎనిమిదవ సంవత్సరం

మానవుని దివ్యశక్తి



ఎవరి శక్తి వారికి తెలియదు కని పించదు. మానవుని ఆత్మలో బ్రహ్మాండమైన శక్తి దాగి ఉంది. అదే దివ్యశక్తి. ఆనందం ఆత్మస్వరూపం. ఆనందం వెలుగే జ్ఞానం. దాని విలాసమే దివ్యశక్తి. ఈ దివ్యశక్తికి ఉద్దీపన కలి గించుకుంటూన్నకొద్దీ మానవుడు తన పాపాలను అతిసులభంగా పోగొట్టుకో గలుగుతాడు. అపకీర్తి కలుగనీయడు. దుఃఖాన్ని నివర్తించుకుంటాడు. జీవితం దివ్యశక్తిమంతం అయిపో తుంది. ఆధ్యాత్మికోన్నత శిఖరాలను అవలీలగా అధిరోహించి అక్కడ అంతులేని ఆనందాన్ని అనుభవిస్తాడు. ఆత్మోపలబ్ధి సిద్ధిస్తుంది. పరమాత్ముని దివ్యసంకల్పాన్ని అనుసరిస్తాడు. మాన వుని యందుండే చీకట్లు నిష్క్ర మిస్తాయి. దివ్యకాంతులతో దేదీప్య మానంగా ప్రకాశిస్తాడు. ప్రపంచా

(మిగతా 3 వ పేజీలో)

మంచిని ఆచరించు

ఎన్నిమతాలు ఉన్నా, ఎన్ని ధర్మాలు ఉన్నా ప్రతీ మతం బ్రహ్మాండమైన అనంత శక్తిని ప్రభవింపజేసి ఒకే పరమ సత్యాన్ని ప్రతీకలద్వారా ప్రకటిస్తూంది. లోకంలో ప్రవర్తిల్లే సాధనలన్నీ అనంత సత్యానికి తీసుకుపోయే వివిధ మార్గాలే మనిషికంటే అతీతుడైన పరమాత్మ ఒకడు ఉన్నాడని, ఆ పరమాత్మను అనుసరించవలసిన ఉత్తమ మార్గాన్ని సూచించడమే ఆ ప్రతీకల సాదృశ్య లక్ష్యం.

ఆత్మవంచనవల్ల స్వాతిశయం పెరుగు తుంది. దాంతో పతనం ఏర్పడుతుంది. గర్వం పతన హేతువు. మనస్సును బట్టి జీవితం ఉయ్యాల ఊగినట్టు ఊగిపోతుంది. జీవితం అస్థిరమనే ప్రాతిపదిక సత్యాన్ని మానవుడు తరచు మరచిపోతాడు. ఇటు వంటి మనస్సులో అశ్ర ఆసూయ, ద్వేషం, అనుమానం, భయం అనే భావాలు ప్రవృద్ధి చెందుతాయి. సంక్షోభంతో కలత చెంది పోయిన మనస్సు శాంతి విశ్వాసాలను అల వరచుకోవాలి. సత్ప్రవర్తనతో, సత్సహవా సంతో సన్మార్గాభిలాషివైతే 'విశ్వాసం' అనే రెక్కలు విప్పుకుంటాయి

సత్ప్రవర్తన కలిగి జీవహింస కలిగించ కుండా ప్రేమానురాగాలను పెంచుకుంటే పరిపూర్ణమైన ఆనందాన్ని అనుభవించగల మని బుద్ధుని వాక్కు. అట్టి పరిస్థితులలో నీకు సంభవించే ఆపదలుగానీ, నీకు కలిగే

''పలికి బొంకుటకన్న పాపమున్నె

అపజయాలుగానీ ఏమ్నీ బాధించలేవు. వ్యక్తిగత శీలాభివృద్ధితో జీవరాసులపై ప్రేమ పెంచుకోవడంవల్ల ఆధ్యాత్మికాభిలాష పెరుగుతుంది. విశిష్ట లక్షణాలతో సదాచార సంపన్నుడైన భక్తుడు దివ్యశక్తికి విధేయుడై ఉంటాడు మంచితనంవల్ల భక్తి జనిస్తుంది. భక్తివల్ల అనుకోకుండా మంచి పుట్టుకు వస్తుంది.



మంచితనం కూడా ఒక అంటురోగం లాంటిదే. మనం మంచిగా ఉంటూ మంచినే చేస్తూంటే అది ప్రవృద్ధిపొందుతుంది. మన కుటుంబంలో ఇతర వ్యక్తులకు, స్నేహితులకు, మన. ఇరుగు పొరుగు వారికి అందరికీ సంక్రమిస్తుంది దీనివల్ల ప్రాపంచిక శాంతి, సామరస్యం ఏర్పడుతుంది.

మంచివల్ల ఆరోగ్యం అభివృద్ధిపొందుతుందని విజ్ఞానశాస్త్రం నిరూపిస్తూంది. లోభంతో, అసూయతో, కోపంతో చెలరేగిపోతూంటే శరీరంలో విపరీతమైన మార్పులు ఏర్పడి సక్రమ శరీర ప్రవర్తనకు భంగం ఏర్పడి అనారోగ్యం ఆవరిస్తుంది. అందుకే సుఖసంతోషాలతో ఆనందకరమైన ఆరోగ్యాభివృద్ధికి సచ్ఛీల ప్రవర్తన ముఖ్యం.

చేసుకున్న వారికి చేసుకున్నంత, కృషిని బట్టే ఫలసాయం. నీవు ఆచరించిన కర్మ ఫలితాన్నే నీవు ఇప్పుడు అనుభవిస్తున్నావు. నీవు మంచిని ఆచరిస్తూన్న కొద్దీ నీ దుష్కర్మ ఫలితాల తీవ్రత తగ్గుతుంది. మనము ధర్మప్రవిష్టమై ఉండాలి. దేహాన్ని, ప్రాణాన్ని, మనస్సుని విశ్వానికి అర్పించి విశ్వధర్మాన్ని ఆచరించు పరమాత్మునికి పక్షపాతంలేదు. క్రూరత్వం లేదు. ధర్మశాస్త్రాలలో ఆధ్యాత్మిక సత్యసూత్రాలు వివ

(మిగతా 4 వ పేజీలో)

(2 వ పేజీ తరువాయి)

న్నంతా స్వవశం చేసుకుంటాడు. దేవునికి చేరువగా సాన్నిధ్య సౌఖ్యాన్ని ఆనందిస్తూంటాడు. మనోనిశ్చయం, ఓర్పు, పట్టుదల ఉంటే మానవునికి ఇది మిక్కిలి సులభసాధ్యం. అప్పుడే విద్యకు అతీతమైన జ్ఞానం సంపాదించగలుగుతాడు శుష్కతర్కాలలో చిక్కుకోక రసానుభూతి ద్వారా జ్ఞానసిద్ధిని పొందగలుగుతాడు.

శాంతికోసం పోరాటం విరమించాలి. పవిత్రత కోసం క్రోధం విడవాలి. ప్రేమకోసం ద్వేషం తొలగించుకోవాలి. ఆత్మత్యాగం కోసం స్వప్రయోజనం వదలుకోవాలి మంచితో చెడును జయించుకోవాలి. ఆత్మచేత ఆత్మోపలబ్ధిని సిద్ధించుకోగలగాలి.

"అజ్ఞానాన్ని తెలుసుకోకపోవడం తెలుసుకోలేనివారి రోగలక్షణం."
—ఎ. బి. ఆల్కాట్

[illegible]

డా. కె. వెంకటసుబ్రమణియన్, వైస్‌ఛాన్సలర్,
పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీ

మనం ఇప్పుడు నవశకంలోకి ప్రవేశిస్తున్నాం. 11 సంవత్సరాలలో క్రొత్త శతాబ్దం ఉదయిస్తుంది. ఈ నూతన శకంలో అట్లాంటిక్ మహాసముద్రాన్ని ఒక గంట లేక గంటలోపుగా దాటేస్తాం రాడారుతో నడుప



బడే కారులు విశిష్టరహదారులలో నిరపాయకరంగా బ్రహ్మాండమైన వేగంతో తిరుగుతూంటాయి జేమ్స్‌బాండ్ చేతి రేడియోలు సర్వసాధారణమైపోతాయి. సౌరపలకలు సూర్యతాపశక్తిని సంగ్రహించి మన ఇళ్ళను చల్లగా ఉంచుతాయి. మరియు వీటి నుండి విద్యుచ్ఛక్తి జనిస్తుంది. కక్ష్యలో పరిభ్రమిస్తున్న వాతావరణ ఉపగ్రహాలు అతి ఖచ్చితంగా వాతావరణాన్ని ముందుగానే సూచిస్తాయి.

మానవ ప్రపంచంలో కూడా క్రొత్త శకం ప్రారంభమవుతుంది కంట్లో కార్నియా మార్చి పెట్టబడుతుంది. కృత్రిమ ధమనులు, యాంత్రిక హృదయాలు అమర్చబడతాయి సాంస్కృతిక రంగంలో బ్రహ్మాండమైన గ్రంథాలు కంప్యూటరు డిస్కులలో భద్రపరచబడతాయి క్లోజ్డ్ సర్క్యూట్ టివి సహాయంతో మన గదిలోనే పెద్ద పెద్ద స్థానిక గ్రంథాలయ సౌకర్యాలు ఏర్పడతాయి. పరిశోధకులు, వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు అతి సౌలభ్యంగా మీట నొక్కి కావలసిన వివరాలను తెలుసుకుంటారు. పిల్లలు ఎలక్ట్రిక్ కారులో స్కూళ్ళకు వెళ్ళివస్తారు. ఇవి కొన్ని సూచనలు మాత్రమే వాస్త

(3 వ పేజీ తరువాయి)

శింపబడ్డాయి. మంచిచెడ్డల విచక్షణకు వివేకం అందరికీ పంచిపెట్టాడు భగవంతుడు. అయినా చక్కని రాజమార్గం వదలి అడ్డదారిన పడిపోతూంటే వ్యక్తి దుష్టస్వభావం వ్యక్తమవుతుంది. దేవుని నిందించవలసిన పనిలేదు.

ఆత్మసంపన్నుడవై లోకకల్యాణంకోసం నీకు నియమితమైన స్వధర్మాన్ని అనుసరించు. సదాచార సంపన్నుడవైతే నీకు నీవు మంచిచేసుకున్న వాడవవుతావు. సమాజానికి మంచిచేసినవాడవవుతావు. సృజనాత్మకమైన మంచి జీవితాన్ని జీవించగలుగుతావు. చేయగలిగిన మంచిని, అన్నివిధాల చేయగల మంచిని, సదా చేయగల మంచిని, అందరికీ చేయగల మంచిని చేసి తరించు.

'పరిశీంచడి పరిశీలనా బుద్ధి ఉంటే
ప్రకృతిని మించిన విద్యాలయం లేదు.'

వానికి ఊహాతీతమైన పరిస్థితులు ఏర్పడ తాయి.

2001 సంవత్సరానికి భారతదేశపు జనాభా 941 మిలియను ఉంటుంది. వీరిలో సుమారు 200 మిలియనుమంది 6-14 సంవత్సరాల మధ్య వయస్సులో ఉంటారు. వీరందరికి సమాన విద్యావకాశాలు లభిం చాలి. 40 లక్షలకు పైబడిన ఉపాధ్యాయులు పాఠశాలలలో నియమింపబడి ఉంటారు.

విద్యావిధానం పూర్తిగా క్రొత్తమార్గంలో రూపొందించాలి విద్యావిధానం బహుముఖ ప్రవేశ సౌకర్యాలు, బహుముఖ నిర్గమన సౌకర్యాలు కలిగి ఉండాలి. వివిధ వైజ్ఞానిక కేంద్రాలు విడివిడిగా ఏర్పడాలి విద్యార్థులకు వయోపరిమితి ఉండనక్కరలేదు. విద్యార్థులు ఇష్టమైన కోర్సులో చేరి అది పూర్తిచేసు కుని వెళుతూంటారు. తిరిగి అవసరమై నప్పుడు తమ సౌకర్యాన్నిబట్టి మరో క్రొత్త కోర్సులో చేరతారు. విద్య నిత్యజీవితంలో అత్యవసరమైన వస్తువుగా పరిణమిస్తుంది.

అధ్యాపక మరియు అధ్యయన మార్గాలు పూర్తిగా మారిపోతాయి. విద్యావిషయక సంస్థల ముఖ్యోద్దేశాలు మరింత విస్తృతం అవుతాయి. అవసరమైన పరిస్థితులను ఎదు ర్కొడానికి ఆటానామస్ సంస్థలు బయలు దేరాలి

సాంకేతిక విద్యారంగంలో విద్యా విధా నానికి క్రొత్త మార్గాలు ఏర్పడి సరి క్రొత్త కల్పనలద్వారా, చర్చలద్వారా అధ్య యనాన్ని మరింత ఆనందదాయకంగా చేయాలి. ఇటువంటి విద్యావిధానమే విస్తృత ప్రచారంలోకి వస్తుంది. క్రొత్త కల్పనలు, వాటి విలువల అంచనా ముఖ్యమై ఉంటుంది ఎవరికివారే తాహతులను, విలు వలను అంచనా వేసుకునే విధానం ప్రచారం లోకి వస్తుంది విద్య అనేది ఒక్క విద్యా సంస్థలతోనే కాదు, ప్రభుత్వం వారి ప్రతీ విభాగం విద్యాసంబంధమై శిక్షణాత్మకంగా రూపొంది పౌరులను దేశాభ్యుదయానికి తోడ్పడేటట్లు చేస్తుంది. గతంలో మనమే అద్వితీయులం అనిపించుకున్నాం మానవ జాతిని శాంతిభద్రత సౌభాగ్యాలతో కూడిన సామ్రాజ్యానికి మళ్ళించమని 21 వ శతాబ్దం పదేపదే హెచ్చరిస్తూంది. క్రొత్త విద్యావిధా

(మిగతా 6 వ పేజీలో)

మిక్కిలి పెద్ద నక్షత్రం అల్ఫా హెర్క్యులిస్



ఇంతవరకు తెలిసిన మిక్కిలి పెద్ద నక్షత్రం అల్ఫా హెర్క్యులిస్. దీని వెడల్పు 39 బిలియను కి మీ లు. చిన్న చిన్న నక్షత్రాల వెడల్పు 1,700 కి మీ.లు ఉంటుంది. భూమి కంటే చాలా చిన్నది. చిన్న నక్షత్రమైనా సూర్యుని వెడల్పు 14,00,000 కి.మీ.లు. తమ జీవిత కాలంలో నక్షత్రాల పరిమాణాలు మారుతుంటాయి.

మానవ జీవితంలో బ్రహ్మాండా ధర్మము,
అంతర్యంగా జ్ఞానము అన్వేషణము.

కరవు ప్రకోప

సీతారవిచంద్రన్

కరవు అంటే క్షామం, కాటకం, దుర్భిక్షం, లేమి అనే అర్థాలు అనేకం ఉన్నాయి. తినడానికి పట్టెడు మెతుకులు దొరక్క, త్రాగడానికి గుక్కెడు నీరు లేక ఆకలితో అలమటించిపోతూ గొంతుక ఎండిపోయి ప్రజలు మరణించే దుస్థితి కరవు ఇటు



వంటి కరవులు ఏర్పడడానికి ముఖ్యంగా దైవిక కారణాలు కొన్ని ఉంటాయి, రాజకీయ కారణాలు కొన్ని ఉంటాయి. భూకంపాలు, అతివృష్టి, అనావృష్టి, తుఫానులు, గాలివానలు, ఉప్పెనలు, పంటలకు పట్టే చీడలు, పీడలు, మిడుతల దండు మొదలైనవి దైవిక కారణాలు. యుద్ధాలు వాటివల్ల జననష్టం, ఆహారధాన్యాల ఉత్పాదన, రవాణా, కొనుగోలు వినియోగంలో ఏర్పడే లోటుపాట్లు మొదలైనవి రాజకీయ కారణాలు. ఇటీవల పారిశ్రామికాభివృద్ధి కలిగి వ్యర్థపదార్థాల పరిష్కారానికి తగిన వసతులు లేక పరిసర మరియు వాతావరణ కాలుష్యాల వల్లకూడా కరవు పరిస్థితులు కొన్నిచోట్ల ఏర్పడుతున్నాయి.

చారిత్రకంగా పూర్వం చాళుక్యులు, చోళులు. కాకతీయులు, విజయనగర చక్రవర్తులు అనావృష్టివల్ల తరచుకలిగే క్షామాన్ని పరిశీలించి దాని నివారణ పథకంగా నీటి వనరుల అభివృద్ధికి అనేక విధాలుగా పాటుపడ్డారు. ఆనాటి నిర్మాణ శిధిలాలు నేటికీ అక్కడక్కడ ఉన్నాయి విజయనగర రాజులు పెద్ద పెద్ద తటాకాలను త్రవ్వించారు. కాలువలు త్రవ్వించి సాగుబడికి లోటులేకుండా పాటుపడ్డారు. అదేవిధంగా వారి సామంతులు సహితం నీటి పారుదలకు ఏర్పాట్లు చేసారు. వ్యవసాయాభివృద్ధికి, నీటి సరఫరాకి ప్రత్యేకంగా ఉద్యోగులను ఏర్పాటు చేసారు. పన్నులను వసూలుచేసి దానిని నీటి పారుదల అభివృద్ధికి ఖర్చు చేస్తూండేవారు. విజయనగర చక్రవర్తులు పాలించిన కాలంలో ఎప్పుడూ ఎక్కడా దుర్భిక్షం ఏర్పడ్డట్టు చరిత్రలో

(5 వ పేజీ తరువాయి)

నంలో ప్రాతిపదికమైన సాముదాయక విద్య ఆధునాతన సాంకేతికత కలిగి ఉంటుంది.

యుఎస్ఎ కేంబ్రిడ్జిలో ఎమ్ఐటి (MIT) ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూటువారు 'మంచి ఇంజనీరు అవడానికి ముందు ఒక మంచి మనిషిగా మారడం ముఖ్యం' అంటారు క్రొత్త శతాబ్దంలో ప్రవేశించి మనం పరస్పర సహాయంతో విద్య ద్వారా ప్రపంచ పౌరుడనిపించుకునే విశ్వమానవుణ్ణి సృష్టిద్దాం.

"చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మం
సదోషంగా అనుష్ఠింపబడినా స్వధర్మమే శ్రేష్ఠము

ఎవరూ వ్రాయలేను క్షామదేవత తాండవించే రాయలసీమ కూడా ఆనాడు పాడిపంటలతో సౌభాగ్య సమృద్ధిగా ఉన్నట్లు పాశ్చాత్యులు గుర్తించారు.

బహమనీ సుల్తానుల పరిపాలనలో క్రీ.శ. 1396 లో ఫిరోజ్‌షా కాలంలో ఏర్పడిన కరవు దుర్గాదేవి కరవు ఇది మహారాష్ట్రలో ప్రారంభమైంది మెల్లిమెల్లిగా కృష్ణా గోదావరి మధ్యప్రాంతాలకు ప్రాకిపోయింది. ప్రజలు సుమారు 30 సంవత్సరాల దాకా తేరుకోలేక పోయారు. క్రీ.శ 1472 లో రెండవ మహమ్మదు షా కాలంలో వర్షాలు కురవక పోవడం వల్ల బీజాపూరులో కరవు ప్రారంభమై దక్షిణ ప్రాంతాల దాకా పాకిపోయి ప్రజలను పీడించింది. తరువాత వర్షాలు పడినా వ్యవసాయానికి రైతులే లేక పోయారు.

దేశంలో అంతర్యుద్ధాలు ప్రబలిపోయాయి. దేశాన్ని ఈస్టిండియా కంపెనీ వారు స్వాధీనం చేసుకున్నారు వీరు స్వలాభాపేక్షతో దేశ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు చెరువులు, నూతులు, ఇతర నీటి వనరులు పూర్తిగా శిథిలమైపోయాయి. కరవు పరిస్థితులను వీరు ఊహించలేదు. దానికి తగిన నివారక చర్యలు చేపట్టలేదు క్రీ.శ. 1790-1792లో తీవ్రమైన క్షామం ఏర్పడింది. వేలకువేలు ప్రజలు మరణించారు మరణించిన వారిని పూడ్చిపెట్టడానికి కూడా చోటు లేక దేశమంతా పుర్రెలతో నిండిపోయింది. అందుకే దానిని 'పుర్రెల కరవు' అన్నారు. ఈ కరవు బొంబాయి, హైదరాబాదు, ఉత్తర సర్కారు ప్రాంతాలవరకు వ్యాపించి దేశాన్ని మొత్తం తుడిచిపెట్టింది. పెక్కుమంది క్షుద్బాధతో మరణించారు ఎంతోమంది దూర దేశాలకు వలసపోయారు. దేశంలో జనసంఖ్య పూర్తిగా తగ్గిపోయింది వ్యవసాయం కుంటుపడింది పరిశ్రమలు క్షీణించిపోయాయి.

క్రీ.శ. 1832-1833 లో ఏర్పడిన పెద్ద కరవువల్ల, అతివృష్టి వల్ల వెనువెంటనే కలిగిన ఉప్పెన వల్ల దేశంలో పాడిపంటలు పూర్తిగా నశించిపోయాయి. ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదులలో కావలసినంత నీరు ప్రవహించలేదు. పంటలు క్షీణించి

ఎవరెస్ట్ శిఖరం ఎక్కడా ఆగకుండా 22 గంటల 36 నిమిషాలలో ఎక్కబడింది



ఫ్రాన్స్‌కు చెందిన మార్క్ బాటార్డ్ పర్వతారోహణ చరిత్రను సృష్టించాడు. ఇతడు హిమాలయ పర్వతశ్రేణిలో సాగర్‌మాతా (ఎవరెస్ట్ పర్వత శిఖరం)ను క్రింద నుంచి 22 గంటల 36 నిమిషాలలో ఎక్కడా ఆగకుండా సెప్టెంబరు 1988 లో శిఖరాగ్రానికి ఎక్కగలిగాడు. ప్రాణవాయువు సహాయం లేకుండా ఈ అద్భుత కార్యాన్ని ఇతడు సాధించాడు.

పోయాయి. గోదావరినుండి మద్రాసు వరకు గల హైవే శవాలతో, ఎముకలతో, జంతు కళేబరాలతో నిండిపోయింది. జనం గ్రామాల నుండి పట్టణాలకు చేరుకున్నారు. ఈ కరవు బొంబాయి, మైసూరు, హైదరాబాదు రాష్ట్రాలకు పాకిపోయింది. ప్రజలు ఆకలితో, బిడ్డ పాపలతో, వృద్ధులతో ఈస్టిండియా కంపెనీ వారి రాజధాని నగరమైన మద్రాసుకు రాజబాట మీదుగా ప్రయాణమై వచ్చారు. దారిలోనే అనేక వేలమంది మరణించారు. ఆ రాజబాటంతా ఒక పెద్ద శ్మశానమైపోయింది. మద్రాసుకు చేరుకున్నవారికి సత్రాధికారులు మొదటిరోజు కొంతమందికి వసతులు కల్పించారు. 1833 నాటికి క్షామబాధితుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. కొంతమందిచేత పనులు చేయించుకుని అన్నం పెట్టారు. కాటకం ఏనాటికీ కానాడు తీవ్రరూపం దరించింది. మద్రాసులో ధాన్యపు కొట్లను లూటీ చేశారు. చుట్టుపట్ల నుండి, దూరప్రదేశాల నుండి జనం మద్రాసుకు చేరడం ప్రారంభించారు ఈ కరవు నందననామ సంవత్సరంలో ఏర్పడింది కాబట్టి దీనిని 'నందన నామ' సంవత్సరపు కరవు అన్నారు.

1865-66లో వర్షాభావం వల్ల తూర్పు కోస్తా జిల్లాలో విపరీతమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. అత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజలు ఆకలితో మరణించారు.

1875-76లో తిరిగి పెద్ద కరవు ధాతు నామ సంవత్సరంలో ఏర్పడింది. దీనిని 'ధాతునామ సంవత్సరపు' కరవు అన్నారు. కృష్ణానది మొదలు కన్యాకుమారి దాకా ఆర్కాటు, సేలం, నెల్లూరు ప్రదేశాలలో ఈ కరవువల్ల ఇక్కడి ప్రజలు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలకు తరలిపోయారు.

19 వ శతాబ్దం మధ్యకాలంలో కృష్ణా, గోదావరి నదులకు ఆనకట్టలు కట్టారు. ఇక్కడి డెల్టా భూములు పాడిపంటలతో సమృద్ధిగా ఉండేవి. 1876-78లో ఏర్పడిన కరవుకు ఇక్కడినుండి ధాన్యం ఎగుమతి చేసారు. అంతే గాకుండా బర్మానుండి, బెంగాలు నుండి, తూర్పుదేశాల నుండి బియ్యం దిగుమతి చేసారు.

(మిగతా 28 వ పేజీలో)

ఎడమవైపు మెదడు కుడివైపు శరీరాన్ని నియంత్రిస్తుంది



ఎడమవైపు మెదడు కుడివైపు శరీరాన్ని నియంత్రిస్తుంది. కుడివైపు మెదడు ఎడమవైపు శరీరాన్ని నియంత్రిస్తుంది. ఎడమచేతి వాటంవారికి కుడివైపు మెదడే చాలా ముఖ్యమైనది.

టి. ఎస్. ఎన్. మూర్తి

ఉడుము బల్లి ఆకారంతో అంతకంటే పెద్దదిగా ఉండే జంతువు. దీనిని 'మోనిటర్ బల్లి' అంటారు. దీని మెడ మృదువుగా ఉండి ఎటుబడితే అటు వంచడానికి వీలుగా ఉంటుంది. గట్టిగా బుసలు కొడుతూ ఉంటుంది. దీని నాలుక పాము నాలికలాగే ఉంటుంది. సాధారణంగా 3 మొదలు 5 అడుగుల పెద్ద పెద్ద ఉడుములు జంతు ప్రదర్శనశాలలలో ప్రదర్శింపబడుతూ




ఉంటాయి ప్రపంచపు ఉష్ణప్రదేశాలలో 30 ప్రజాతుల మోనిటర్ బల్లులు కనిపిస్తున్నాయి.

భారతదేశంలో ముఖ్యంగా సాధారణ ఉడుము (Common monitor), భారతదేశపు పశ్చిమోత్తర దిక్కున నివసించే ఎడారి ఉడుము (Desert monitor), తూర్పు ఇండియా పసుపు ఉడుము (Yellow monitor) మరియు అండమాను, నికొబారు దీవులలోను, సుందర్‌బాన్స్‌లో నివసించే నీటి ఉడుము (Water monitor) మొత్తం నాలుగు రకాలు ఉన్నాయి.


పెద్ద శరీరంతో భయంకరంగా ఉన్నా ఇవి అవలీలగా పైకి ఎక్కగలవు వేగంగా పరుగెత్తగలవు. నీటిలో మొసలిలాగా ఈదగలవు. పట్టుదలతో పోట్లాడగలవు. ఇవి తినని పదార్థం అంటూ లేదు. బ్రతికివున్న జంతువులను, చచ్చిపోయిన జంతువులను తింటాయి. ముఖ్యంగా కోళ్ళ పెంపకపు దొడ్లలో జొరబడి కోడిగ్రుడ్లను మింగేస్తాయి. ఇవి ఆహారాన్ని నమిలి తినవు పెద్ద పెద్ద ముక్కలు చేసుకుని మింగేస్తాయి.

అపాయం సంభవిస్తుందని తెలుసుకున్న వెంటనే తమ్ము తాము రక్షించుకోడానికి ప్రయత్నిస్తాయి ఈ ప్రయత్నంలో దగ్గర ఉండే చెరువులు, నదులలోకి దూకి ఈదుకు పోతాయి. కొన్ని సురక్షిత ప్రదేశాలకు తప్పుకుని చెట్లు ఎక్కుతాయి కాని ఎప్పుడైనా తప్పించుకోలేని పరిస్థితులలో శత్రువుకి చిక్కినప్పుడు 5 అడుగుల తన శరీరాన్ని గాలితో ఉబ్బించుకుని భయంకరంగా బుసలు కొడుతూ లావుపాటి బలిష్టమైన తోకతో అటు ఇటు కొడుతుంది. రంపపు కోరలవంటి కోరలను ప్రదర్శిస్తూ వాడియైన గోళ్ళను పైకి జాపుతూ ఆత్మరక్షణకు ప్రయత్నిస్తుంది.


WATER MONITOR

ఉడుము పట్టు చాలా గట్టిగా ఉంటుంది మహారాష్ట్రలో వీటిని 'గోర్‌పాడ్' అంటారు. శివాజీ కాలంలో మహారాష్ట్ర వీరులు, దొంగలు మొదలైనవారు వీటి సహాయంతో తమ పనులు సాధించుకునే వారు. దీని నడుముకి పెద్ద బలిష్టమైన పొడుగాటి తాడుగట్టి పెద్ద పెద్ద కోట గోడలకు ఎక్కిస్తారు. ఉడుము సునాయాసంగా గోడ ఎక్కి వెనుకప్రక్క ఆధారాన్ని గట్టిగా పట్టుకుంటుంది. దానికి వ్రేలాడగట్టిన తాడు సహాయంతో వీరులు సులభంగా బ్రహ్మాండమైన గోడలను ఎక్కేవారు.

ఇండోనేషియాలో 'కొమోదో డ్రాగన్' (Komodo Dragon) సుమారు 10 అడుగుల పొడవు 300 పౌండ్ల భారంతో ప్రపంచంలో మిక్కిలి పొడవైనది, భారవంతమైనది. ఇంత భయంకరమైన జంతువు


MINIATURE DRAGON

మనుష్యులను వేటాడదు. పెద్ద పెద్ద అడవి పందులను, లేళ్ళు, దుప్పులు మొదలైన వాటిని సులభంగా కొండచిలువ పాములు లాగా మ్రింగేస్తాయి.

మానిటర్ (ఉడుము) గ్రుడ్లు చాలా రుచిగా ఉంటాయి. వీటి రక్తంలో ఉండే క్రొవ్వు నుండి తయారుచేసిన నూనె వృద్ధుల, కంటి జబ్బులకు ఔషధంగా వాడతారు వీటి చర్మంతో అనేక అందమైన వస్తువులు తయారుచేస్తారు.


భారతదేశానికి 130 వ్యాపార నౌకలు

నేడు భారతదేశానికి 130 వ్యాపార నౌకలు ఉన్నాయి. వీటికి మొత్తం 6.5 మిలియను టన్నుల భారాన్ని చేర వేసే సామర్థ్యం ఉంది.

“అనుభవాలను సమగ్రదృష్టితో
అన్వయించుకుంటే సామరస్యం సిద్ధిస్తుంది.”

పారచూట్

పై నుంచి క్రిందికి జారుతున్న వస్తువు వేగం తగ్గించి మెల్లిగా పడేటట్లు చేయడమే పారచూట్ సాధనం యొక్క ముఖ్యమైన పని. విమానంలో నుంచి భూమిమీదికి దిగడానికి వైమానికులు, సైనికులు ఉపయోగించే బట్టతో చేయబడిన గొడుగు ఉత్తమ తరగతికి చెందిన పారచూటు.



పారచూటు వైశాల్యంవల్ల గాలిలో మెల్లిగా ఈత్సుకుంటూ దిగుతుంది. 7.5 మీటర్ల వెడల్పు ఉండే పారచూటుతో ఒక వ్యక్తి సెకండుకి 4.5 మీటర్ల వేగంతో దిగుతాడు. ఎత్తైన గోడమీదనుంచి దూకినట్టుగా భూమి మీదికి దిగుతాడు.

ఇప్పుడు వైమానికులను సంరక్షించడానికి యుద్ధసమయంలో సైన్యానికి సరఫరాలను చేర్చడానికి, అంతరిక్షవాహనాలను, లాండింగ్ కాప్స్యూల్స్ను భూమిమీదికో, లేక సముద్రం మీదకో మెల్లిగా దింపడానికి పారచూట్లు తోడ్పడుతున్నాయి. చాలా వేగంగా పోయే విమానాలు తగ్గిన వేగంతో భూమిమీదికి దిగడానికి పారచూట్లు ఉపయోగపడతాయి.

లియోనార్డో డా విన్సీ (ఇటలీ) మొట్టమొదట 1495 లో పారచూటు చిత్రాన్ని చిత్రించాడు ఇది ఒక గుడారం ఆకారంలో మడవడానికి వీలు లేకుండా ఉంటుంది. ఒక కొయ్య చదరం సహాయంతో ఇది తెరవబడి ఉంటుంది. గాలివల్ల పారచూటు తెరచుకుని ఉంటుందని అతడు తెలుసుకోలేకపోయాడు. ప్రత్యక్షంగా పారచూటును తయారుచేసుకుని ఉపయోగించే ధైర్యం లేకపోయింది ఇతడికి.

మొట్టమొదటి ఉపయోగానికి వీలైన పారచూటు ఒక ఫ్రెంచి యోధుడు తయారుచేశాడు 1783 లో సెబాస్టిన్ లియోనార్ మాడ్ ఒక పెద్ద గోపురంమీది నుంచి పారచూటుతో అపాయం లేకుండా దిగగలిగాడు.

బొంబాయిలో నిరాశ్రయులు అత్యదికంగా ఉన్నారు

బొంబాయిలో ఇళ్ళు లేని నిరాశ్రయులు అత్యధికంగా 50,185 మంది ఉన్నారు. కలకత్తా, ఢిల్లీలలో వరుసగా 48,440 మంది మరియు 28,777 మంది నిరాశ్రయులు.

"కాలం గడపడం అంటే కాలప్రబోధం
కలిగించుకోడమే గాని, ఏండ్లు నింపుకోడం కాదు."

అవార్డులు

భారతదేశపు ఫిల్ముకి గోల్డెన్ ఈగిల్

"మహాత్మా గాంధీస్ విజన్ ఇండియా ఎ క్రైస్ట్ విత్ ఫ్రీడమ్" అనే భారతదేశపు ఫిల్ముకి మిక్కిలి గౌరవప్రదమైన అమెరికన్ గోల్డెన్ ఈగిల్ అవార్డు లభించింది ఇదే భారతదేశపు విదేశీ విధానం మీది మొట్ట మొదటి డాక్యుమెంటరీ సినిమా.

* * *

టాటా ఎలక్ట్రిక్ కంపెనీలకు 1988 నేషనల్ అవార్డు

బొంబాయి టాటా ఎలక్ట్రికల్ కంపెనీలకు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి ఉద్యమాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చివారు ఏర్పరచిన 1988 సం ॥ పు నేషనల్ అవార్డు లభించింది. రాడార్ సబ్ సిస్టమ్స్ దేశీయంగా అభివృద్ధి చేసిన దానికి ఇది లభించింది.

* * *

మదర్ థెరీసాకు 1988 ఐసినోవర్ మెడాలియన్

నోబెల్ శాంతి బహుమానం పొందిన మదర్ థెరీసాకు 1988 ఐసినోవర్ మెడాలియన్ బహూకరించబడింది. పీపుల్ టు పీపుల్ ఇంటర్నేషనల్ మిక్కిలి పెద్ద బహుమానం ఇది. ప్రపంచంలో దీనాతిదీనులైన దరిద్రుల సేవకు, ఉద్ధరణకు ఈమె పూనుకుంది.

* * *

సారాభాయ్‌కి 'ట్రీ ఆఫ్ లెర్నింగ్' అవార్డు

కమిషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ ఆఫ్ ది ఇంటర్‌నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ వారి 1988 'ట్రీ ఆఫ్ లెర్నింగ్' అవార్డు అహమ్మదాబాదు, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ డైరక్టరు శ్రీకార్తికేయ వి. సారాభాయికి ఇవ్వబడింది. పరిసర విద్యాభివృద్ధికి గణనీయమైన సేవకు ఈ అవార్డు ఇతడికే లభించింది.

గుడ్లగూబ అదృష్టం అంటారు



ప్రాచీన కాలంలో రోము (ఇటలీ) ప్రజలు గుడ్లగూబను అదృష్టంగా పరిగణించే వారు.

"పువ్వు క్రింద ముల్లు గ్రుచ్చుకోకుండా
గులాబీని త్రుంచడం కుశలత్వానికి నిదర్శనం."

ఆదాయానికి తగిన వ్యయం

కోసూరి శీలామాధవ్

పూర్వం తాత ముత్తాతలు కట్టించిన పెద్ద నాలుగిళ్ళ భవంతిలో తండ్రి సంపాదిస్తూంటే మగపిల్లలు పెరిగి పెద్దవారై ఉద్యోగాలు చేసుకుంటూ ఒక ఇంటి అల్లుళ్ళయి, ఆడ పిల్లలు కోడళ్ళై పుట్టింటి నుంచి అత్తింటికి జేరగా అవిభక్త సమిష్టి కుటుంబ విధానంతో జీవితం గడిచిపోయేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి దేశం సర్వతోముఖపారిశ్రామిక వృద్ధితో ప్రగతిని పొందుతూంది ఉద్యోగావకాశాలు అధికమవుతున్నాయి. వ్యక్తులు కుటుంబం అనే పంజరంలో నుంచి విడిపోతున్నారు యువకుల మనోభావాలు మారిపోతున్నాయి. అవిభక్త సమిష్టి కుటుంబం విచ్ఛిన్నమైపోతూంది ఎవరి జీవితం వారిది. ఎవరి కుటుంబం వారిది అందరి ఉద్యోగాలు ఒకేరీతిగా ఉండవు అందరి ఆదాయాలు ఒకే సమంగా ఉండవు. వచ్చే ఆదాయానికి తగిన ఖర్చులు ఉంటూంటాయి. ఇబ్బందులు లేకుండా జీవించడానికి భర్తతో పాటు భార్యకూడా ఉద్యోగం చేయవలసి వస్తూంది సాధారణంగా అందరికీ ఉండే సమస్యే ఇది ఆదాయానికి తగిన వ్యయంతో జీవితాన్ని గడుపుకోవడం ముఖ్యం మంచంకొద్దీ కాళ్ళు చాచుకోవాలి దానికే మరి!

ఖర్చులు అన్నీ వివరంగా ఏరోజు ఖర్చులు ఆరోజు వాయిదా వేయకుండా, బద్ధకం లేకుండా వ్రాసుకోవాలి పెద్ద పెద్ద పద్దులకు అవసరమైన సొమ్ము ముందుగానే కేటాయించుకోవాలి వ్యక్తిగత ఆదాయం అవసరాలను బట్టి పద్దులను వివరించుకో. నెల సామానులు, రేషను బియ్యం, పాలు, కూరగాయలు, పిల్లల చదువులు, బట్టలు, బస్ ప్రయాణాలకు అయే ఖర్చులకు డబ్బు కేటాయించుకోడం ఉత్తమం. ఇక అనుకోకుండా ఏర్పడే ఖర్చులు ఉంటుంటాయి. స్నేహితుల ఇంట్లో పెళ్ళి పేరంటం జరగవచ్చు పుట్టిన రోజు పండుగ చేసుకోవచ్చు. బహుమతులు తీసుకెళ్ళాలి కదా! అకస్మాత్తుగా ఊరునుంచి బంధువులు వస్తారు. ఆతిథ్యం ఇవ్వాలికదా!

మానవ నిర్మితమైన ఉపగ్రహాలను మొట్టమొదట న్యూటన్ సూచించాడు



ఆంగ్లేయ భౌతిక శాస్త్రజ్ఞుడు, సుప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు అయిన సర్ ఐజాక్ న్యూటన్ 1687 వ సం. లో ప్రచురించబడిన ఒక గ్రంథంలో మానవ నిర్మితమైన కృత్రిమ ఉపగ్రహాలను మొట్టమొదట సూచించాడు.

"కొద్దిలోనే సుఖాన్ని పొంది సంతృప్తి చెందితే సృష్టిలో వెరుగుదలే కనిపించదు."

పీటికోసం కొంత డబ్బు ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి ఉత్సాహయింపుగా ముందు ఆలోచనతో పీటికి అంచనా వేసుకుంటే కంగారు పడిపోనక్కరలేదు. ఆదాయంలో కొంత భాగం ఫిక్సెడ్ డిపాజిట్లు, ప్రావిడెంటు ఫండు ఇన్సూరెన్స్ వగైరాలకి కేటాయించుకుంటూండాలి


ఈ విధంగా ఒకసారి బడ్జెట్ తయారు చేసుకున్న తరువాత ఆర్థిక నిర్వహణా కౌశలాన్ని అవలంబించాలి. జాగ్రత్తగా వివేకంతో ఖర్చులను ఎదుర్కొంటూండాలి. బజారులో ఏదో చూసిన వెంటనే దానిని కొనేయవద్దు. ఆత్మబలంతో ఎంత ఆశగా ఉన్నాసరే మంచి, చెడ్డలు దీర్ఘంగా ఆలోచించే నిశ్చయం చేసుకోవాలి దానిమీద పెట్టుబడి సరైనదో, కాదో బాగా ఆలోచిస్తే మీకే తెలుస్తుంది. ఈ విధంగా అనవసరమైన ఖర్చుల్ని తగ్గించి వాస్తవంగా మనకు జీవితంలో ఉపయోగపడే వస్తువులను మాత్రమే కొంటే, చేపే ఖర్చు సార్థకమవుతుంది.

మార్కెట్టులో పరిస్థితులు ఎప్పటికప్పుడు గమనిస్తూండాలి. తగ్గింపు ధరలలో అమ్మకాలు, రిబేటు అమ్మకాలు, మరియు ప్రత్యేక సీజన్ అమ్మకాలు ఏర్పాటు చేస్తుంటారు. ఇలాటి చోట్ల కావలసిన వస్తువులు కొంత చౌకగా లభిస్తాయి సరకుల బాగోగులు చూసి నష్టపడిపోకుండా బాగా లబ్ధిపొందేటట్టు గమనించి కొనుగోలు చేస్తూండాలి. దానివల్ల ఎంతో డబ్బు మిగులుతుంది.

చౌకగా వస్తాయని నాసిరకాన్ని కొనగూడదు. విశిష్టమైన మంచి నాణ్యతగల వస్తువులను కొంటే దీర్ఘకాలం మన్నుతాయి; ఇబ్బందులు ఉండవు. ఇటువంటి కొనుగోలు వల్ల ఉత్తరోత్తరా మంచి లాభం కలుగుతుంది. చౌకరకం వస్తువులు కొని తరువాత వాటితో ఇబ్బందులు పడిపోకూడదు. కాబట్టి డబ్బు ఆదా కావాలంటే ఎప్పుడూ నాణ్యతకే విలువ ఇవ్వాలి.

ముఖ్యావసరాల మీద ఖర్చులు తగ్గించుకొనడం కంటే వెర్రితనం ఉండదు. రోగాలు, జబ్బులు ముదరక ముందే చికిత్సను పొందుతూండాలి రోగాలను నయం చేసుకోవాలి.

తోడేళ్లు మందలు మందలుగా వేటాడతాయి



తోడేలు సాధారణంగా ఇంట్లో మచ్చిక చేయబడే కుక్క జాతికి చెందినది. ఇవి ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా ప్రదేశాలలో విస్తారంగా నివసిస్తాయి. బాగా పెరిగిన మగ తోడేలు 40 మొదలు 50 కి.గ్రా.ల బరువు ఉంటుంది, 1.5 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి కుక్క కంటే పెద్దతల ఉంటుంది. వంటినిండా బొచ్చు ఉంటుంది. ఛాతీ ఇరుకుగా ఉంటుంది. బలంతో ఉన్న తోడేళ్ళ సమూహాలు, గ్రామ గుంపులు, గుంపులుగా వేటాడతాయి.

"ద్వేషం ద్వేషం వల్ల కాదు, ప్రేమవల్లే నశిస్తుంది. ఇదే శాశ్వతమైన ధర్మం."

—బుద్ధుడు

లేకపోతే హాస్పిటళ్ళలో అడ్మిట్ కావలసి వస్తుంది. అనవసరమైన ఖర్చులు పెరిగిపోతాయి.

పిల్లల చదువు విషయాలలో ధారాళంగా ఉండాలి. వాళ్ళకు ఉపయోగించే బొమ్మల పుస్తకాలు, కథల పుస్తకాలు కొనడానికి వెనుతీయకూడదు. ఈ పుస్తకాలకు కూడా ప్రత్యేకంగా బుక్‌ఫేయిర్స్, ఎగ్జిబిషనులు జరుగుతుంటాయి. కాబట్టి అటువంటి సమయాలలో మంచి పుస్తకాలు తక్కువ ధరలకు కొనిపెట్టడం చాలా మంచిది. ఎంతో లాభకరం.

ఇంట్లో పొదుపు చాలా ముఖ్యం. నీరు, కరెంటు అవసరమైనంతే వాడాలి. ఎక్కడ ఎంత లైటు అవసరముంటుందో తెలుసుకుని ఆ లైటునిచ్చే బల్బులు వాడుకోవాలి. చదువుకోడానికి పెద్ద పెద్ద ట్యూబులైటులు పెట్టుకుంటే, గుమ్మాల దగ్గర చిన్నకాంతి దీపాలు సరిపోతాయి. అవసరం లేనిచోట దీపం వెలగనీయవద్దు. గ్రైండరు, మిక్సీ ఎంత ఉపయోగమో అంతే ఉపయోగించాలి. సాయంకాలం మొదలు రాత్రి వరకు టివి చూడకూడదు. అవసరమైన ప్రోగ్రాములు చూస్తుండాలి అదే విధంగా రేడియో, ఇస్త్రీ పెట్టె వాడడంలో కరెంటు ఆదా చేస్తూ ఉండాలి ఇలాగ అలవాటు చేసుకుంటే ఎలక్ట్రిసిటీ బిల్లుమీద డబ్బు చేరివస్తుంది. ఈ జాగ్రత్తల వల్ల ఎంతో సొమ్ము ఆదా అవుతుంది. ఇదే విధంగా నీటి వాడకంలో కూడా పొదుపు వహించాలి. చెడిపోయిన సామానులు రిపేరు చేయడానికి వీలుగా ఉంటే వెంటనే రిపేరు చేయించుకోవాలి.

వివేకంతో ఆదాయాన్ని నిర్వహించాలి. ఉన్న ఆదాయంతో వివేకంతో జీవిత ప్రమాణాలను అధికం చేసుకోవచ్చు. అదే నేర్పు, నైపుణ్యం. ఈ విధంగా పొదుపును నేర్పుకొని అనుసరిస్తే ఉన్న ఆదాయంతోనే కుటుంబ భావిజీవితానికి కూడా ఆదా చేసుకోవచ్చు.

ఆపిల్ పల్ప్ నుండి శక్తి ఉత్పాదన

ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న ఆపిల్స్ చాలామటుకు సీసాలలో జ్యూసు తయారీకి ఉపయోగించబడుతున్నాయి. ఒక్క యునైటెడ్ స్టేట్స్‌లో ఆపిల్ పరిశ్రమకు 1.5 బిలియను టన్నుల [illegible] ఆపిల్ పల్ప్ (పొమేస్) [illegible] 10 మిలియను డాలర్ల వ్యయం అవుతుంది. పొమేస్ నుంచి మిథేన్‌ను సంగ్రహించి [illegible] ఉపయోగించడానికి కార్నెల్ యూనివర్శిటీలో ఇంజనీర్లు కొత్త విధానాలు కనుగొన్నారు. ఒక టన్ను పొమేస్ నుంచి రూ. 180 నుంచి రూ. 380 వరకు గల శక్తి ఉత్పన్నమవుతుంది. [illegible] 'అనరోబిక్ డైజెషన్' విధానం [illegible] జరుగుతుంది.

— [illegible] సౌజన్యంతో

"మానవునికి ఈశ్వర ప్రేమ ఎంత అవసరమో
ఈశ్వరునికి మానవుని ప్రేమా అంతే అవసరం."

వనితాలోకం

ఉత్సాహం కలిగించే నిమ్మ!

విటమిను C పుష్కలంగా లభించే నిమ్మరసం ఒక గ్లాసెడు వెచ్చని నీటిలో పిండి పరగడుపున తాగితే ఎంతో ఆరోగ్యకరం ఉత్సాహాన్ని కలిగిస్తుంది. వండిన అన్నంమీద నాలుగు చుక్కలు నిమ్మరసం పిండితే అన్నం బాగా తెల్లగా, కనిపిస్తుంది. పువ్వులా ఉంటుంది. కూరలకు, చెట్నీలకు ఒక ప్రత్యేకమైన రుచిని కలిగిస్తుంది. కొద్దిగా నిమ్మరసం పైన వేస్తే అరటి ముక్కలు, ఆపిల్ ముక్కలు నల్లబడవు. నిమ్మ ఊరగాయ ఎంతో హితవుగా ఉంటుంది.

* * *

కాఫీ మరకలు పోవాలంటే?

కాఫీ ఒలికితే ఎప్పుడూ సిద్ధంగా కార్బొనేటెడ్ సోడా చేతికి అనువుగా ఉంచుకో. నీళ్ళలో కలిపి దాంతో కడిగితే కాఫీ మరకలు వెంటనే పోతాయి.

* * *

రెఫ్రిజిరేటర్‌లో వాసన రాకుండా ఉండాలంటే?

ఒక చిన్న కప్పులో బేకింగ్ సోడా వేసి దానిమీద కొద్దిగా వినిగర్ వేసి రెఫ్రిజిరేటర్‌లో ఉంచి తలుపు మూస్తే దుర్వాసన రాదు.

* * *

జిప్‌లు నిరాటంకంగా జరగాలంటే?

జిప్‌లు బిగుసుకుపోతూంటే జిప్ మూసి ఉంచి కొద్దిగా సబ్బు పట్టించండి జిప్ తీసి తిరిగి కొద్దిగా పళ్ళ మధ్య పూయండి. జిప్ ఏ ఆటంకం లేకుండా మృదువుగా అటు ఇటు జరుగుతుంది.

'గంగా' అమోఘమైన ఆయుధ నౌక

[illegible]

"'జ్ఞానేన శూన్యః పశుభిస్సమానః'
జ్ఞానం లేని మానవుడు పశువులతో సమానం."

చిట్టి దేవతలకు చిన్న కథలు

బీర్బల్ తెలివి

స్వామిని శారదాప్రియానంద

ఒకప్పుడు అక్బరు చక్రవర్తికి ఒకరు ఒక చిలుకను బహూకరించారు. ఆ చిలుక అనర్గళంగా మాట్లాడుతుంది. అక్బరు చక్రవర్తి దీనిని ఎంతో అభిమానంతో చూసుకుంటూ తీరికైనప్పుడల్లా దాంతోనే కాలం గడుపుతూండేవాడు. చక్రవర్తి కాపలా

BIRBAL – AKBAR

వాళ్ళను పిలిచి చిలుకను జాగ్రత్తగా కనిపెడుతూండమని. ఇతరులను ఎవ్వరినీ దాని దరి చేరనీయవద్దని ఆజ్ఞాపించి, చిలుక మరణవార్త ఎవరు తెస్తే వారికి మరణదండన విధింపబడుతుందని కూడా చెప్పాడు.

కొన్ని రోజులకు కర్మవశాత్తు పంజరంలో చిలుక ప్రాణాలుపోయాయి. పొద్దున్నే దానికి తిండి పెట్టడానికి వచ్చినవారు చిలుక మరణించడం చూశారు. నిజమో, కాదో అని తిరిగి పరీక్షించి చూశారు నిజమే. చిలుక మరణించింది. ఈ వార్త చక్రవర్తికి తెలియజేయడం ఎలా అని ఆలోచిస్తున్నారు. చిలుక మరణించిందని చెప్పకపోతే చక్రవర్తే ఎప్పుడో చూచినప్పుడు ఎందుకు చెప్పలేదని దండిస్తాడు. చెబితే దండిస్తానని చెప్పాడు. చెప్పినా తప్పే; చెప్పకపోయినా తప్పే. ఏంచేయాలో తెలియక విచారిస్తున్నారు. ఎవ్వరూ చక్రవర్తి దగ్గరకు వెళ్ళి ఈ వార్త అందజేయడానికి ముందుకు రాలేదు. కాలం గడిచిపోతూంది. ఇంతలో వారికి బీర్బల్ జ్ఞాపకం వచ్చాడు. వెంటనే బీర్బల్ దగ్గరకు వెళ్ళి జరిగిన కథంతా వివరించారు.

అమూల్యమైన లిఖిత గ్రంథాల జీర్ణోద్ధారణ

ప్రాచీన గ్రంథ సంరక్షణకు ఇటలీ రోములో ప్రభుత్వ ఆధీనంలో నిర్వహింపబడుతూన్న హాస్పిటల్ ఒకటుంది. ఇచ్చట అమూల్యమైన ప్రాచీన గ్రంథాలను, పురుగులు కొట్టిన గ్రంథాలను ప్రత్యేక రసాయనిక ప్రక్రియతో పునరుద్ధరిస్తారు. 1938లో ఏర్పాటైన నాటినుంచి ఇక్కడ అమూల్యమైన లిఖిత గ్రంథాలు, సుప్రసిద్ధ ప్రాచీన [illegible] అవసరమైన [illegible] సహాయాన్ని అందిస్తున్నారు.

"మాటకు ప్రాణం సత్యం, కోటకు ప్రాణం సైన్యం, జాతికి ప్రాణం నీతి, నోటుకు ప్రాణం ప్రాలు." —బాబా

బీర్బల్ మంచి మాట, చమత్కారం, తెలివితేటలు గల హాస్యగాడు. బీర్బల్ 'విచారించకండి, నేనీ వార్తను చక్రవర్తికి చెబుతాను' అని అన్నాడు.

బీర్బల్ రాజసభలో కూర్చున్న అక్బరు దగ్గరకు వెళ్ళాడు. చక్రవర్తి బీర్బల్‌ను చూచి 'ఈ సమయంలో ఇక్కడకు ఎందుకు వచ్చావు. ఏం విశేషం' అని అడిగాడు.

"సేవకులు నన్నువెళ్ళి చిలుకను చూడ మన్నారు" అని బీర్బల్ చెప్పాడు

"క్రొత్త ఏమిటి? చిలుక క్రొత్తవిద్యలు ఏవైనా నేర్చిందా?"

"లేదు ప్రభూ? చిలుక ఏ క్రొత్త విద్యా చూపడంలేదు."

"అది ఎగురుతూందా?"

"లేదు ప్రభూ! అది అసలు రెక్కలు కూడా కదపడంలేదు"

"తిండి తింటూందా?"

"లేదు ప్రభూ! అది తిండి తినడం లేదు సరికదా నీరుకూడా త్రాగడంలేదు"

"అది పాడుతూందా? ఊరికే కూర్చుందా?"

"పాట పాడటంలేదు, అసలు కూర్చోను లేదు."

"అది చూస్తుందా, నీ మాటలు వింటూందా?"

"అదేవింత. అది చూడడంలేదు. ఎవ రైనా మాట్లాడినా వినడంలేదు."

"అయితే ఊపిరి తీసుకుంటూ ఊరికే కూర్చుందా?"

"పడుకునే ఉంది మహాప్రభూ! ఊపిరి కూడా తీసుకోడంలేదు."

"ఏం చెబుతున్నావు ఊపిరి తీసుకోడం లేదూ? అయితే చిలుక మరణించిందా?"

"ప్రభూ! ఆ విషయం మీకే తెలియాలి! చిలుక చనిపోయిందని నేను చెప్పలేను స్వామీ. విషాదకరమైన వార్త తెచ్చినందుకు నాకు మరణశిక్ష తప్పదు గదా!"

అక్బరు చిరునవ్వుతో "ఎంత బాగా మాట్లాడావు బీర్బల్. ఎంత మృదుమధురంగా చెప్పావు చిలుక మరణవార్త నేను సేవకు లను ఎవ్వరినీ దండించను" అని చక్రవర్తి వాగ్దానం చేసాడు.

భారతదేశాన్ని వరల్డ్ ఫిల్మ్ మ్యాప్‌మీద చూపించిన మొదటి భారతీయ ఫిల్మ్ డైరక్టరు




సత్యజిత్ రే వరల్డ్ ఫిల్మ్ మ్యాప్ మీద భారతదేశాన్ని చూపించిన మొదటి భారతీయ ఫిల్మ్ డైరెక్టరు. ఆయన తీసిన మొదటి చిత్రం 'పథేర్ పాంచాలి' అది 1955 లో తీయబడింది.

"నానాత్వం, ఏకత్వం బయట లేదు, ఏకత్వం నానాత్వం బయట లేదు, అందుకే ఏకం అనేకం, అనేకం ఏకం అవుతుంది."

సుగంధద్రవ్యాలు - అల్లము

సత్యన్ పారిడా

అల్లం అన్ని కాలాలలోను కాలనియమం లేకుండా బాగా పండే ఔషధ జాతి మొక్క. ఇది ఇప్పుడు వివిధ ఉష్ణప్రదేశాలలోను, ఎక్కువగా ఉష్ణంలేని ప్రదేశాలలోను పండింపబడుతూంది. మిరియం వంటి



సుగంధ ద్రవ్యమైన ఈ అల్లానికి కూడా దాని వంటి ఔషధ గుణాలే ఉన్నాయి. ఇండో నేషియా దీని జన్మస్థానమని కొందరంటారు. ప్రాక్పశ్చిమ దేశాలన్నిటిలోను ప్రాచీన కాలం నుంచీ ఇది వాడుకలో ఉంది. 'అద్రాక్' (Adrak) అని చెప్పబడే అల్లం ఒక్క భారతదేశంలోనే గాక చైనాలోకూడా పురాతన కాలంనుంచీ ఉపయోగంలో ఉంది. సుమారు 1వ శతాబ్దం A.D. లో వ్యాపారస్థులు దీనిని దక్షిణ యూరప్ మెడిటరేనియన్ ప్రాంతాలలో ప్రవేశపెట్టారు. 11వ శతాబ్దం నాటికి ఇంగ్లండులో బాగా ప్రసిద్ధిపొందింది. 16వ శతాబ్దం మధ్యభాగంలో దక్షిణ అమెరికా నుండి స్పెయిన్‌కు ఎగుమతి ప్రారంభమైంది.

పోషకాంశాలు 100 గ్రా.ల పచ్చిఅల్లంలో ప్రోటీనులు 2.3 గ్రా, క్రొవ్వు పదార్థాలు 0.9 గ్రా, పీచు 2.4 గ్రా, కార్బోహైడ్రేటులు 12.3 గ్రా, సున్నము 11 మి.గ్రా, భాస్వరం 60 మి.గ్రా, ఇనుము 2.6 మి గ్రా, విటమిను C 6 మి గ్రా లు లభిస్తాయి. ఇంతేగాకుండా దీంట్లో విటమిను A, విటమిను B_1 మరియు B_2, నియాసిన్ కూడా కావలసిన పాళ్ళలో లభిస్తాయి. అయొడీన్, ఫ్లోరీన్ మరియు గ్లూకోజు, ఫ్రక్ట్రోజు, సుక్రోజు కొద్ది పాళ్ళలో ఉంటాయి. శరీరారోగ్యాభివృద్ధికి పై చెప్పిన పదార్థాలన్నీ అవశ్యకములే

ప్రత్యేకం చిన్న చిన్న దుంపలను భూమినుంచి త్రవ్వి బాగా కడిగి ఎండలో ఎండబెడతారు. మంచి వేసవి ఎండ, వాతావరణంలో తగినంత తేమ, కొద్దిపాటి వర్షపాతం దీని సాగుకి చాలా ముఖ్యం. అల్లం భారతదేశంలో ముఖ్యమైన వాణిజ్యపు పంట. ఉత్తమరకం అల్లం భారతదేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేయబడుతూంది

అల్లం పులుపు. కొద్దిగా పులుపుదనం ఉండే అల్లం చాలా కాలం నుంచి అనేక ఔషధాలలో వాడుతున్నారు.

ఎండబెట్టిన అల్లం శొంఠి ఈ శొంఠిని పొడి చేసి ముఖ్యంగా పానీయాలకు, ఇతర అనేక తినే పదార్థాలకు రుచి పెరగడానికి ఉపయోగిస్తారు ఘాటుగా ఉండే దీని సువాసనను జింజెరోన్ (Zingerone) అంటారు.

"పద్యరచనలో సులభ సాధ్యమైన
రసస్ఫూర్తి, గద్యరచనలో సులభం కాదు."

పచ్చి అల్లం అనేక వంటకాలలో రుచికోసం కలుపుతారు. చట్నీ తయారుచేసుకుంటారు. పీచులేని లేత అల్లం సన్నగా ముక్కలుకోసి పాకంలో ఉడికిస్తారు

అల్లం నూనెను (Ginger oil) ఎండిన అల్లంతో తయారుచేస్తారు ఘాటైన నిమ్మ నూనె వాసన వచ్చే అల్లపు నూనెను సువాసన వస్తువుల తయారీలో ఉపయోగిస్తారు. సువాసనకి పానీయాలలోను, ఇతర వంటకాలలోను కూడా ఉపయోగిస్తారు

అల్లంలో లభించే ఓలియోరెసిన్ (oleo-resin) వల్ల దానికంత ఘాటుతనం వస్తుంది. బాగా చితకగొట్టిన అల్లాన్ని ఎసిటాన్ లేక ఆల్కహాల్‌లో కలిపి వేడిచేసి ఆవిరిగా మారుస్తారు దీనిని అజీర్ణవ్యాధులకు ఔషధంగా వాడతారు.

కొన్ని తయారీలు - ఉపయోగాలు

భారతదేశంలో అల్లంతో కాండీ మురబ్బా అనే రెండు ముఖ్యమైన పదార్థాలు చేసుకుంటారు ఇతర రకరకాల జాములు, మార్మలేడులు, అల్లపు రొట్టె, మిఠాయిలు తయారు చేస్తారు.

జింజిరేల్ (Gingerale) తియ్యగా ఉండే కార్బొనేటెడ్ పానీయము. మంచి సువాసనతో ఘాటుగా ఉంటుంది. వివిధ రకాల కూర ముక్కలను అల్లపురసంలో ఉరకబెట్టి జింజరు బీరును కూడా తయారు చేస్తారు తేనెలో కలిపిన అల్లపురసం దగ్గు, జలుబులకు మంచి ఔషధం. అల్లంలో అంటిహిస్టమైన్ పదార్థాలు లభిస్తాయి కాబట్టి కొన్ని రకాల ఎలర్జీల నివారణకి దీనిని ఔషధంగా ఉపయోగిస్తారు.

అనేక రకాలైన బలవర్ధక ఔషధాలలోను టానిక్కులలోను ఉత్తేజాన్ని కలిగించే ఔషధంగా అల్లపు రసం ఉపయోగిస్తారు

టర్నిప్పులు, కారెట్లు మొదలైనవి మెత్తగా కోరి కొద్దిగా కొబ్బరికోరు కలిపి కావలసినంత ఉప్పుచేర్చి పోపు వేసి సన్నగా తరిగిన అల్లపు ముక్కలు చేర్చి పైన నిమ్మరసం పిండి, కొద్దిగా పైన కొత్తిమీర ఆకులు వేసి పచ్చికోసుంబరి చేసుకుంటారు. మంచి ఆరోగ్యకరము రుచికరము కూడా. సన్నగా తరిగిన అల్లపు ముక్కలు, జీలకర్ర, సైంధవ లవణం నిమ్మరసం కలిపి ఎండలో ఆరబెట్టి ఔషధం తయారుచేస్తారు. ఇది మంచి పైత్యహారి

(మిగతా 24 వ పేజీలో)

చందమామ బరువు



చందమామ 73,000,000,000,000,000,000 టన్నుల భారం తూగుతుంది. దాని అర్ధవ్యాసము 3,476 కి.మీ లు. అది భూమికి 3,84,000 కి.మీ.ల దూరంలో ఉంది. దీనికి భూమికి సంఘర్షణ ఏర్పడి చందమామ కదిలే పోతే, దాని వేగం సెకండుకి 11 కి.మీ. ఉంటుంది.

"హృదయంలోని ఆనందమును ఏ వస్తువు ఉద్బుద్ధము చేయునో ఆ వస్తువు ఆనందమైనది."

ఉద్యోగం కావాలంటే?

ఎమ్. ఆర్. సాయ్

ఎక్కడికి వెళ్ళినా సరే. ఎవరికైనా సరే మొట్టమొదట ఎదురయే ప్రశ్న 'నీ అనుభవం ఏమిటి?' అని ఏ అనుభవం లేకుండా ఏ ఉద్యోగం రాదు ఉద్యోగం లేకుండా అనుభవం రాదు వీటి సంబంధం విష వలయం వంటిది కొంతవరకు ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు మొట్టమొదట



నువ్వు చదువుకునేటప్పుడే సెలవుల్లో ఉద్యోగం తప్పనిసరిగా చేపట్టు.

దీనివల్ల నీ కంత జీతం లభించకపోయినా నీవు పొందే సర్టిఫికెట్లు ఉత్తరోత్తరా నీకు ఎంతో సహకరిస్తాయి. రెండవది కాలేజీ రోజులలో సాధ్యమైనంత అధికంగా ఇతర వ్యాపకాలలో సంబంధం పెంచుకో. వీటి వల్ల నీవు పొందిన సర్టిఫికెట్లు నీ సాధనలను తెలియజేస్తాయి.

ప్రసిద్ధి పొందిన పెద్ద పెద్ద కంపెనీలన్నిటికీ అప్లికేషన్ పెట్టుకో. ఎందులోనైనా చేరగలిగితే అంతకంటే ఏం కావాలి? ఇంకో మంచి మార్గం చిన్న తరహా లేక మధ్య తరహా కంపెనీలలో చేరడం. నీకు చేరడానికి సులభంగా అవకాశం లభిస్తుంది. అంతకంటే కూడా అటువంటిచోట్ల నీకు అన్ని రంగాలలోను అనుభవం కలుగుతుంది. ఆ తరువాత పెద్ద కంపెనీలలో ప్రవేశించవచ్చు, బాగా రాణించవచ్చు.

ఒక ఉద్యోగానికి ఎలా అప్లై చేయాలి అనేది చాలా ముఖ్యం. మంచి కాగితం ఉపయోగించు. నీ పేరు, అడ్రసు సుస్పష్టంగా పైన ఉండాలి. అప్లై చేసే తేదీని మరచిపోవద్దు. తారీఖు లేని ఉత్తరం అనేటప్పటికి 'ఏమిటి ఇతడికి ఇంత అశ్రద్ధ అనిపిస్తుంది' ఉద్యోగాధికారికి. ఉత్తరాన్ని సరైన అధికారికి పంపాలి. ఆయన పేరు, ఉద్యోగం, కంపెనీ పేరు, అడ్రసు అన్నీ తప్పు లేకుండా వ్రాయాలి.

నువ్వు ఏంచేయగలవు? వాళ్ళ కంపెనీలో నీవు వాళ్ళకెలా ఉపయోగపడతావు? అనే విషయాలు వివరిస్తూ ఒక పేజీకి ఎక్కువ కాకుండా అధికారికి అప్లికేషన్ వ్రాయాలి. ఇతర వివరాలన్నీ దానికి చేర్చాలి రెండో మూడో నీకు పరిచయం ఉన్న మంచి పలుకుబడిగలవారి పేర్లు వ్రాయడం నీకు ఎంతో సహకరిస్తుంది. వారి అంగీకారం పొందే వారి పేర్లను వ్రాయి.

అవసరమైతే ముఖాముఖిగా ఇంటర్వ్యూకి రావడానికి సిద్ధం అంటూ ఉత్తరంలో తెలియజేయి. దీనివల్ల నీ ఆత్మవిశ్వాసం తెలు

"ధర్మసూత్రాల ప్రత్యక్షాభ్యాసయోగంవల్ల ప్రయోజనం కలుగుతుందిగాని వినడంవల్ల కాదు." —వివేకానంద

స్తుంది. ఉద్యోగిగా చేర్చుకోడానికి మరి కొన్ని అవకాశాలు ఏర్పడతాయి. అప్లికేషన్ అందంగా టైపు చేయించు, వ్రాసి పంపించాలని నిబంధన ఉంటే తప్ప. పోస్టు చేసే ముందు అప్లికేషన్‌లో సంతకం చేశావో లేదో చూసుకో. తప్పులులేకుండా చూసుకో జత చేయవలసిన సర్టిఫికెట్లన్నీ వరుసలో



సరిగా పెట్టావో లేదో గమనించు. తరువాత కవరుమీద ఎడ్రసు తప్పు లేకుండా చూచి తగిన తపాలాబిళ్ళలు అతికించు. ఇంటర్వ్యూకి వెళ్ళేటప్పుడు బట్టలు సరిగా వేసుకోవాలి. లార్డు చెష్టర్ ఫీల్డ్ తన కొడుక్కి చెప్పిన ఉపదేశం చూడండి. అందంగా బాగా కనపడడం కంటే వేరే యోగ్యతాపత్రం అక్కర్లేదు ఏదో ఇష్టం వచ్చినట్టు పిక్‌నిక్ డ్రెస్ వేసుకోవద్దు. జుట్టు సాధారణంగా బాగా దువ్వుకో ఇవి వ్యక్తిగత అభిప్రాయలమీద ఆధారపడినా సాధ్యమైనంత వరకు బాగా ఉతికి ఇస్త్రీ చేసిన బట్టలు. పంటి షర్టు టై లేకపోతే, బుష్‌షర్టు లేకపోతే, సఫారీ సూటు వేసుకోవాలి. దీనివల్ల ఇంటర్వ్యూ చేసేవారికి నీమీద సదభిప్రాయం ఏర్పడుతుంది నిన్ను పిలిచినప్పుడే వెళ్ళి సరిగ్గా నమస్కారం చేయి కూర్చోమని అన్నప్పుడే ధీమాగా ధైర్యంగా కూర్చో. బిర్రబిగిసిపోవద్దు ఇటువంటి వివరాలే ఇంటర్వ్యూ చేసేవాళ్ళ మనస్సులమీద ముద్రలు వేసేస్తాయి

అడిగినదానికి పూర్తిగా సరైన జవాబులు ఇవ్వాలి. అబద్ధం చెప్పవద్దు. సరికాని సమాచారం చెప్పవద్దు ఏ ప్రశ్నకైనా జవాబు నీకు తెలియకపోతే సూటిగా చెప్పు భయపడకు.

ఎప్పుడూ అపాయకరమైన జవాబు 'ఏ పనైనా చేస్తానని' చెప్పుకోడం. నీకుండే ప్రత్యేక నైపుణ్యాలు విడి విడిగా తెలియజేయి. నీకు తెలిసిన ఇతర భాషలు, టైపింగ్ వగైరా. చివరగా అవకాశం ఇస్తే తెలియనివి త్వరగా నేర్చుకోగలనని హామీ ఇవ్వు. జవాబులు చెప్పేటప్పుడు వివరంగా చెప్పాలి. ఆ రోజు పేపరు బాగా చదువుకుని వెళ్ళు. సాధారణంగా ఇంటర్వ్యూలో అడిగే రెండు మూడు ప్రశ్నలు దానిమీద ఆధారపడి ఉంటాయి (మిగతా 31 వ పేజీలో)

అదేనా సమస్య!

ఒక గ్రామంలో ఒక గొప్ప ధనవంతుని అంత్యక్రియల తరువాత పురోహితుడు మిక్కిలి విచారంతో దీనావస్థలో ఏడుస్తున్న ఒక వ్యక్తిని సమీపించి 'ఆ మరణించిన వ్యక్తికి మీరు బంధువా?' అని అడిగాడు. దానికా వ్యక్తి 'లేదండీ. అదే నా సమస్య' అని బదులిచ్చాడు.

"ప్రాతిపదికమైన జీవితధర్మాలకు పూర్తిగా వశమైపోవడమే విజ్ఞానమనిపించుకుంటుంది."

మీకు తెలుసా?

షేక్స్పియర్ నాటకమండలిపేరు

షేక్స్పియర్ నాటక మండలి పేరు "కింగ్స్‌మెన్".

* * *


చైనాలో 210 బిలియను సైకిళ్ళు

చైనాలో 210 బిలియను సైకిళ్ళు ఉన్నట్టు అంచనా వేయబడింది.

* * *

ఏనుగు 7.6 లీటర్ల నీటిని పీల్చగలదు:

40,000 కండరాలు ఉన్న తొండంతో ఏనుగు 7.6 లీటర్ల నీటిని లోపలకు పీల్చు



కుని వీపుమీదికి జల్లుకుంటుంది; విరజిమ్ము తుంది లేకపోతే త్రాగడానికి నోటిలో పోసుకుంటుంది.

* * *

నిప్పుకోడి గ్రుడ్డు మనిషి భారాన్ని మోస్తుంది!

నిప్పుకోడి గ్రుడ్డుపై గుల్ల మనిషిభారాన్ని మోయగలిగినంత దళసరిగా ఉంటుంది.

* * *

అతి సున్నితమైన రాబోటు

జపానులో హిటాచీ కంపెనీ వారు అభివృద్ధిచేసిన మూడు (వేళ్ళ) రాబోటు 'హస్తము' అతితేలికగా, చక్కగా, సున్నితంగా పనిచేస్తుంది. అతిసున్నితంగా ఉండే రబ్బరు చర్మం కప్పబడుతుంది. దీనిలో మానవుని దేహంలో ఉండే సున్నితమైన మజిల్ ఫైబర్స్ (muscle fibres) లాంటి సన్నని మెమరీ అల్లాయ్ వైరులు ఉంటాయి.

—'జపాన్ టు డే' సౌజన్యంతో

(8 వ పేజీ తరువాయి)


ఈ కరవు సమయంలో మద్రాసు, మైసూరు, హైదరాబాదు, బొంబాయి రాష్ట్రాలలో ప్రజలు రెండేళ్ళపాటు కరువుతో తహతహలాడిపోయారు. ఈ కరవే తరువాత మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లకు వ్యాపించిపోయింది. చివరగా 1943 లో బెంగాలు, ఒరిస్సా, రాయలసీమ ప్రదేశాలలో కరవులు ఏర్పడ్డాయి. ఇటీవల ఇప్పుడు తిరిగి రాజస్థాన్, ఒరిస్సా ప్రాంతాలలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి.

దేశంలో అనేక చోట్ల అప్పుడప్పుడు ఏర్పడే ఈ కరవులను గురించి వాస్తవమైన వివరాలు పూర్తిగా ప్రకటింపబడక పోయినా అన్ని కరవులపరిస్థితులు ఒకేరీతిగా ఉంటాయి. ఆధునిక సౌకర్యాలను అనుసరించి క్షామ నివారక చర్యలు మాత్రం అభివృద్ధిమార్గంలో కొనసాగుతుంటాయి.

"జీవితాన్ని రూపాంతరం పొందించే అనుభవమే దివ్యానుభూతి. ఇదే ఆత్మ సాక్షాత్కారం."

తేనెటీగ రెక్కలు సెకండుకి 440 సార్లు కొట్టుకుంటాయి!

తేనెటీగ రెక్కలు నిమిషానికి 26,400



సార్లు అంటే సెకండుకి 440 సార్లు కొట్టుకుంటాయి

* * *

మాక్స్‌వెల్ కనిపెట్టిన విద్యుదయస్కాంత తరంగ సిద్ధాంతం:

రేడియో, రాడారు, కాంతి, X కిరణాలు గురించి తెలుసుకోడానికి ప్రాతిపదకమైన విద్యుదయస్కాంత తరంగ సిద్ధాంతాన్ని బ్రిటిష వైజ్ఞానిక శాస్త్రవేత్త జేమ్స్ క్లార్క్ మాక్స్‌వెల్ (1831–1879) నిర్వచించాడు.

* * *

ప్రపంచంలో మొట్టమొదటి సొరంగ రైలు దారి

ప్రపంచంలో మొట్టమొదటి సొరంగ రైలుదారి (Metro) లండన్ (ఇంగ్లండు) లో 1863 లో ప్రారంభింపబడింది మొట్ట మొదట ఈ రైళ్ళు ఆవిరితోనడుపబడేవి

3 కోట్లమంది నిరుద్యోగులు

భారతదేశంలోగల 741 ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి కేంద్రాలలో రిజిష్టరు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 3 కోట్లను దాటింది. ఉద్యోగం లేనివారి సంఖ్య నెలకు మూడు లక్షల చొప్పున పెరుగుతూంది.

—ఇండియన్ లేబర్ అబ్జర్వర్

(20 వ పేజీ తరువాయి)

అల్లంతో తయారు చేసుకునే మసాలాటీ చాలా రుచిగా ఉంటుంది మామూలు టీ తయారు చేసేటప్పుడు కొద్దిగా సన్నగా తరిగిన అల్లం ముక్కలను ఉడుకుతూన్న నీళ్ళలో వేస్తే చాలు.


ఆవకాయ లాగా అల్లం ఊరగాయ కూడా ఎంతో రుచిగా ఉంటుంది

శొంఠి వ్యాపారానికి అల్లాన్ని క్రమపరచి శొంఠిని తయారుచేస్తారు. పచ్చి అల్లాన్ని కొద్దిగా ఉడకబెట్టి 5, 6 రోజులు ఆరబెట్టి దానిని పలచని సున్నపుతేటలో నాననిచ్చి తిరిగి ఎండబెడతారు తిరువాన్కూరులో నిమ్మ పులుసు కలిపిన నీళ్ళలో అల్లాన్ని నానబెట్టి మంచి రకం శొంఠిని తయారు చేస్తారు. 5 గ్రాముల శొంఠి 1 గ్రాము మిరియాలు కావలసినంత బెల్లంతో 10 గ్లాసుల నీటిలో బాగా ఉడకబెట్టిన కషాయంలో వేడి వేడిపాలు కలపగా వచ్చిన శొంఠి కషాయం కాఫీ, టీలను మించిన మంచి రుచికరమైన (సుక్కు-కషాయం) పానీయము

"శ్రవణశక్తి ఉంటే హృదయంలో దివ్యగానం వినిపిస్తుంది, ఘ్రాణశక్తి ఉంటే విశ్వవ్యాప్తమైన ఆధ్యాత్మిక సుగంధం తెలుస్తుంది."

పట్టణాలకు మోజు

ప్రపంచం జనాభాలో 40 శాతం మంది పెద్ద పెద్ద పట్టణాలలోను, నగరాలలోను నివసిస్తున్నారు. 21 వ శతాబ్దానికి ఇది 50 శాతానికి పెరిగిపోగలదని యునైటెడ్ నేషన్స్ ఫండ్ ఫర్ పాపులేషన్ ఆక్టివిటీస్ వారు అభిప్రాయాన్ని తెలియజేసారు. అంతే కాదు ఆనాటికి మిక్కిలి పెద్ద 15 నగరాలలో అధమం 13 నగరాలు అభివృద్ధి పొందుతూన్న వర్థమాన దేశాలలోనే ఉంటాయంటారు.



అభివృద్ధిపొందుతూన్న వర్థమాన దేశాలలో 1975 లో 28 శాతం జనాభా నగరాలలోనే నివసిస్తూంది. క్రొత్త శతాబ్దం ప్రారంభమయేటప్పటికి ఇది 44 శాతానికి పెరుగుతుంది. ఇంకో విధంగా చెప్పుకోవాలంటే ఇప్పుడు 830 మిలియను మంది ఉన్న నగరవాసులు క్రొత్తశతాబ్ది ప్రారంభానికి 2150 మిలియనుకు పెరిగిపోతారు. ఆఫ్రికాలో నగరవాసుల సంఖ్య 160 మిలి మండి 350 మిలియనుకు - అంటే సుమారు రెట్టింపుకు పైగా పెరిగిపోతుంది. లాటిన్ అమెరికాలో 75 శాతం జనాభా నగరాలలో నివసిస్తారు.

ఒక మిలియను పైబడిన జనాభాతో ఉన్న నగరాలలో జనాభా అతిశీఘ్రంగా పెరుగుతుందని సూచింపబడింది. 1950 లో ఆఫ్రికాలో ఈజిప్టు ముఖ్యపట్టణమైన కెయిరో ఒక్కటే మిలియనుజనాభా నగరంగా భావింపబడింది. 2000 సంవత్సరానికి ఇటువంటి నగరాలు 60 దాకా ఉండవచ్చుని, వీటిలో 11 నగరాలలో జనాభా 4 మిలియను పైబడి ఉండవచ్చునని అంచనా వేయబడింది. ఆసియాలో ఒక మిలియనుకు పైబడిన జనాభాతో ఉండే నగరాలు 160 అవుతుందని భావించబడింది. మధ్య అమెరికా మెక్సికోలో మెక్సికో నగరం ప్రపంచంలో మిక్కిలి పెద్దనగరం. దీని జనాభా 18.1 మిలియను. ఇది 26.3 మిలియనుకు పెరుగుతుందని ఊహించబడుతూంది ప్రపంచంలో రెండవ పెద్ద నగరంగా పరిగణించబడిన బ్రెజిల్‌లోని సావోపాలో జనాభా 24 మిలియను సంఖ్యను అందుకుంటుంది.

అభివృద్ధిపొందుతూన్న వర్థమానదేశాలలో నగరాలకు వలసలు వచ్చి చేరే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతూంది. గ్రామీణ ప్రదేశాలనుంచి ప్రతిరోజూ 75,000 మంది వాసయోగ్యమైన గృహనిర్మాణ సౌకర్యంలేని పట్టణాలలోకి వచ్చి చేరిపోతున్నారు. వీరిలో చాలామంది అభివృద్ధి పొందుతూన్న దేశాలలో నగరాల చుట్టుపట్ల చట్టవిరుద్ధంగా ఆక్రమించిన స్థలాలలోను, వరదలకు గురి

"ధర్మబద్ధముగాని అర్థము లోకుల ద్వేషాన్ని,
ధర్మబద్ధముగాని కామము లోకుల దూషణను కొని తెస్తాయి."

అయ్యే భద్రతలేని ప్రదేశాలలోను, బంజరు భూములలోను, కొండల చుట్టుపట్ల ప్రదేశాల లోను చేరుకుంటున్నారు. స్థానికంగా లభ్యమయ్యే ముఖ్యంగా డోరియా రేకులు, ప్లాస్టిక్ షీట్లు, పాకింగ్ పెట్టెలు, ఆకులు, మట్టివంటి వస్తుసామగ్రితో ఇళ్ళు నిర్మించు కుంటారు.




కలకత్తాలో 67 శాతం జనాభా అక్రమంగా ఆక్రమించిన మకాములలో నివసిస్తారు. అలాగే పశ్చిమ ఆఫ్రికా నైజీరియాలోని ఇబడాన్‌లో 75 శాతం నివసిస్తారు.

మెట్రోపాలిటన్ మెక్సికోలో అంచనా వేయబడిన జనాభా 18.1 మిలియను. ఇందులో అధమం 7 మిలియను మంది అక్రమంగా ఆక్రమించిన ప్రదేశాలలోనే నివసిస్తారు. వీరి జనాభా సంవత్సరానికి సుమారు 6,00,000 మంది చొప్పున పెరిగిపోతూంది. సాధారణంగా అక్రమంగా ఆక్రమించిన ప్రదేశాలలో నివసించేవారు 1000 మందికి పైగా ఒకే ఒక మంచినీటి పంపు మీద ఆధారపడి ఉంటారు. ఇక్కడ 80 మొదలు 90 శాతం జనానికి మూత్రపురీషాల విసర్జనకు మరియు ఇతర పనికిరాని వ్యర్థపదార్థాల పరిష్కారానికి ఏ విధమైన సౌకర్యాలు, వసతులు కనిపించవు.

యుఎస్ఎలో సుమారు 2 మిలియను మందికి గృహవసతిలేదు. ఈ సంఖ్య ఏనాటి కానాడు పెరిగిపోతూంది. పెద్ద పట్టణాల లోను, నగరాలలోను పరిస్థితులు చాలా హీనంగా ఉంటాయి. జనం పార్కులలోను, రోడ్లప్రక్క సందులలోను, బ్రిడ్జిల క్రింద, గుమ్మాల దగ్గర నివసిస్తారు. ఏదో కొద్ది మంది అదృష్టవంతులకు మాత్రమే నీడపట్టు ఉంటుంది. ఒక్క న్యూయార్కులో 40,000 మంది నిరాశ్రయులు ఉన్నారు.

గృహవసతిలేని వారిగతి, మురికివాడలో నివసించేవారి అనారోగ్య పరిస్థితులు, లోతట్టు పట్టణాల క్షీణావస్థవల్ల అక్కడ ప్రజలు ఎదుర్కోవలసిన గడ్డు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మానవుడికి తిండి తరువాత ఉండడానికి ఇల్లే ముఖ్యం. ప్రపంచం అంతటా నగర పునాదులే కదలిపోగలవనే ఆందోళన కలుగుతూంది. పెద్ద పెద్ద నగరాలను సాంస్కృతిక కళాకేంద్రాలుగా రూపొందించాలంటే సృజనాత్మకమైన యోజనలు, పథకాలు ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున చేపట్టడం అవసరం.

—'వరల్డ్ గుడ్‌విల్ న్యూస్‌లెటర్'
సౌజన్యంతో




''యజ్ఞము, తపస్సు, జ్ఞానము, భక్తి
భగవంతుని పొందుటకు ఉపాయములు.''

యాత్రాస్థలాలు

శృంగేరి

సుప్రసిద్ధ శైవమత సంస్కర్త, గొప్ప తాత్త్వికుడు, అద్వైత మత స్థాపనాచార్యుడు అగు శంకరాచార్యులు 8 వ శతాబ్దం A.D. లో నేడు కర్ణాటకాలో ఉన్న శృంగేరిలో నివసిస్తూ (రోము, ఇటలీలో



"పావల్ చెయిర్" ఏర్పరచినట్టు) ఆధ్యాత్మిక సింహాసనాన్ని స్థాపించాడు. నాటినుండి నేటి దాకా ఈ ఆధ్యాత్మిక సింహాసనాన్ని ఎందరో మత గురువులు అధిష్ఠించారు. నేడు శృంగేరి ఒక గొప్ప యాత్రాస్థలంగా తుంగభద్రా తీరంమీద చెట్లమధ్య అందమైన ప్రదేశంలో నెలకొని ఉంది.

శృంగేరిలో మఠం (ధార్మిక సంస్థ) భారతదేశంలో ఆర్థికంగా మిక్కిలి ఎక్కువ భాగ్యవంతమైనది. మఠాధికారిని జగద్గురువు అంటారు. అధికారం, మాట, పలుకుబడి గలవాడు. ప్రత్యేక సమయాలలో వారు అమూల్యమైన వజ్రాలతోను, ముత్యాలతోను పొదిగిన కిరీటాన్ని ధరిస్తారు. దీనిని పూర్వం మహారాష్ట్ర రాజులవద్ద ముఖ్య మంత్రులైన పీష్వాలు బహూకరించారు. పచ్చని పతకంతో ముత్యాలహారం కూడా ఇచ్చారు. ఇక్కడ పీఠ శారదాదేవిని ఆరాధిస్తారు. మఠానికి చెందిన గ్రంథాలయంలో అచ్చుకాని సంస్కృతం వ్రాత గ్రంథాలు అనేకం ఉన్నాయి. ఇవి చాలా అమూల్యమైన గ్రంథాలు. నేడు పీఠాధిపతిగా ఉన్న జగద్గురు శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామివారు ఈ గ్రంథాలను ప్రచురించడానికి తగిన ఆర్థిక సహాయం చేస్తున్నారు.

ఒక అపూర్వ సంఘటనవల్లే శ్రీ శంకరాచార్యులవారు ఈ మఠాన్ని శృంగేరిలో స్థాపించారు. పవిత్రమైన తుంగానదీ తీరం మీద శ్రీ శారదాదేవి విగ్రహం ప్రతిష్ఠాపించిన ప్రదేశంలో ఒక త్రాచుపాము పడగ విప్పి సూర్యుని వేడి తగలకుండా పిల్లలను పెడుతూన్న ఒక కప్పను సంరక్షిస్తూంది. పరస్పర వైరుధ్యం ఉండవలసినచోట అత్యంత ఆదరాభిమానాలు వర్థిల్లుతున్న ఆ పవిత్ర ప్రదేశమే అనువైన చోటని శ్రీ శంకరాచార్యులవారు శారదాదేవి పీఠాన్ని శృంగేరిలో స్థాపించారు. ప్రేమ ఔదార్యాల ప్రవృద్ధిని నేటికీ ఈ మఠంలో చూడవచ్చు.

తుంగానదీ తీరమున శ్రీ శంకరాచార్యులవారు ఒక రాతిపై శ్రీ చక్రాన్ని చెక్కి దానిపై శారదాదేవి విగ్రహం ప్రతిష్ఠాపించారు. ఈ శృంగేరి శారదాపీఠానికి మొట్ట

"అనుకున్న పని ఆగిపోయి అనుకోని విధంగా హఠాత్తుగా జరగడం దైవయోగం."

మొదటి అధిపతిగా నియమింపబడిన శ్రీ సురేశ్వరాచార్యులవారు శంకరాచార్యుల వారి శిష్యుడు. శంకరాచార్యులవారు శిష్యుడైన సురేశ్వరాచార్యులకు చంద్రమౌళీశ్వర లింగాన్ని, ఒక గణపతి విగ్రహాన్ని ఇచ్చారు. ఆనాటినుండి ఏళ్ళ తరబడి నేటి దాకా పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రగతిలో ఈ వేదాంత సామ్రాజ్యం వర్ధిల్లుతూంది.



HH SANKARACHARYA OF SRINGERI

ప్రస్తుత మఠాధిపతి శ్రీ 'అభినవ విద్యాతీర్థ మహాస్వామి ఒక దివ్యపురుషుడు. గొప్ప తేజస్వాలి. దేశంలో వివిధ ప్రదేశాల నుండి జనం వీరి దర్శనం కోసం వస్తారు. 'గత వైభవాన్ని రక్షించుకుంటూ భవిష్యత్తుకు ఉద్యమించాలి' అనేదే నేటి మానవ లోకానికి జగద్గురువు దివ్య సందేశం.

శృంగేరి వ్యక్తిగత ఆధ్యాత్మికాభివృద్ధికి అనువైన ప్రదేశం. ఏనాటి కానాడు పెరిగి పోతూన్న నవనాగరిక ప్రదేశాలకు దూరంగా ఉన్న శృంగేరీ దివ్య సౌందర్యంతో ఆధ్యాత్మిక చైతన్యతతో విరాజిల్లుతూంటుంది. 14 వ శతాబ్దం A. D. లో విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన హరిహర మరియు బుక్కరాయల కాలంలో ఇచ్చటి మఠము, దేవాలయం రాతితోను, సున్నంతోను నిర్మించబడ్డాయి. విజయనగర రాజులు నిర్మించిన విద్యాశంకర దేవాలయం హొయసల మరియు ద్రావిడ సంస్కృతికి చెందిన శిల్పకళా వైభవంతో అలరారుతూ ఉంటుంది.

ఇచ్చట మఠాధిపత్యము వంశపారం పర్యంగా సంక్రమించదు. వ్యక్తిగత సామర్థ్యాన్ని, అర్హతలనుబట్టి మఠాధిపత్యం లభిస్తుంది. శృంగేరీ మఠానికి కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకా, తూర్పు బెంగాల మొదలైన ప్రదేశాలనుంచి గొప్ప గొప్ప శాస్త్రీకులు, విద్వాంసులు మఠాధిపత్యాన్ని వహించారు. న్యాయశీలము, అధ్యయన ప్రావీణ్యత, పాండిత్యము, సామర్థ్యత, మానవీయత మొదలైనవే శృంగేరీ జగద్గురువుల విశిష్ట లక్షణాలు. వీరు భక్తుల సమస్యలను శాస్త్రీకదృష్ట్యా తీర్చి జ్ఞానమార్గంలో తరింపజేస్తారు.

జర్మనీలో మిక్కిలి ప్రాచీనమైన యూనివర్సిటీ

50,000 పైబడ్డ విద్యార్థులతోను 8,000 మంది అధ్యాపక మరియు ఇతర సిబ్బందితోను కొలోన్ (Cologne) యూనివర్సిటీ జర్మనీలో మిక్కిలి ప్రాచీనమైనది. ఈ యూనివర్సిటీ 600 సంవత్సరాలనాటిది. దీని సంస్థాపక పత్రము మే 21, 1388 లో 6 వ పోప్ అర్బన్ చే సంతకం చేయబడింది.


—'హల్లో ఫ్రెండ్స్' సౌజన్యంతో

"ఇతరుల హక్కులను తెలుసుకోనంతవరకు ఎప్పుడూ సంస్కారం చెందలేము." —విలియం రోజర్స్

మాజిక్ దారం

ఆంద్రీఇవాఖ్‌నోవ్

అనేక సంవత్సరాలకు ముందు మన పూర్వీకులు కొండగుహలలో నివసించేవారు. జంతువుల చర్మమే బట్టగా ధరించేవారు. ఉపయోగకరమైన సామాన్య వస్తువులు తయారుచేసుకోడం వారికి బాగా తెలుసు. రాతితో కత్తులు, బాణాలు తయారు



చేసేవారు. జంతువుల చర్మంమీది బొచ్చును ఉపయోగించుకునేవారు. చెట్లనారు నుంచి దారంగా పేని ముతక దుస్తులను నేసి కట్టుకోడానికి వాడేవారు.

ఇప్పుడు మనకి మంటల మధ్యకూడా నిర్భయంగా సంచరించడానికి నిప్పు అంటుకోని సూట్లు ఉన్నాయి. దీనిని తయారుచేయడానికి నూలు ఉపయోగించరు. ఊలు ఉపయోగించరు. రా తి ని ఉపయోగిస్తారు. అద్భుతమైన సూటు రాతితో తయారు చేస్తారు. కాబట్టి అంటుకుని మండిపోదు. ఈ బట్టలు ఉపయోగించే దారం పోగులు రాతితోనే కాదు కార్బన్ (carbon) నుండి తయారు చేయవచ్చు. కార్బన్‌నుండి తయారైన దారపు పోగులు ఉక్కుతో తయారైన దారపు పోగులకంటే నూరురెట్లు దిట్టంగా ఉంటాయి.

ఇటువంటి గట్టి కార్బన్ ఫైబర్‌కి ప్లాస్టిక్ పూతపెట్టి అంతరిక్షంలో తిరిగే నౌకలకు పలకలుగా ఉపయోగిస్తారు. ఇది త్రుప్పుపట్టదు. దీంతో తయారైన కార్లు వానకి, మంచుకి చెడిపోవు. ఈ క్రొత్త పదార్థంతో అతి సౌలభ్యంగా కావలసిన రూపంలో వస్తువులు తయారుచేసుకోవచ్చు. పెద్ద పెద్ద ఫోర్జ్‌ప్రెస్‌లు అవసరం లేదు. వ్యర్థపదార్థాలు ఏమీ ఉండవు.

అంతరిక్ష నౌకలు, వాయువిమానాలు, కార్లు దీంతో తయారవుతున్నాయి. టెన్నిస్ రాకెట్‌లు, బైసికిళ్లు మంచి దృఢంగా, అందంగా దీంతో తయారుచేసుకోవచ్చు. ఇప్పుడు లోహం, ప్లాస్టిక్, కొయ్యకు బదులుగా ఈ మాజిక్ దారంతో అనేక వస్తువులు తయారుచేస్తున్నారు.

—'మిషా' సౌజన్యంతో

నీరు లేకుండా మానవుడు జీవించలేడు

ఆహారం లేకుండా 40 రోజులపాటు జీవించగలిగినా మానవుడు నాలుగు రోజులకు పైన నీరు లేకుండా జీవించలేడు.

"ఆధ్యాత్మిక జీవనంలో పరిపూర్ణమైన విశ్వాసం, శరణాగతి అనుభవయోగ్యాలు."

ప్రపంచవార్తలు

ప్రపంచంలో మిక్కిలి పెద్ద 'డ్రై డాక్స్':

బ్రిటన్‌లో కాస్టెయిన్ ఇంటర్ నేషనల్ మరియు టైలర్ ఉడ్రో ఇంటర్ నేషనల్ అనే రెండు సివిల్ ఇంజనీరింగ్ సంస్థలు చేరి యునైటెడ్ అరబ్ ఎమిరిషప్ దుబాయ్‌లో ప్రపంచంలో మిక్కిలి పెద్ద నౌకా నిర్మాణ కేంద్రాన్ని నిర్మించారు. సముద్రంమీద ప్రయాణం చేసే మిలియను టన్నుల పెద్ద పెద్ద నౌకలకు వసతి సౌకర్యాలకు దీనికి మూడు రేవులున్నాయి ప్రతిదీ 3 గంటల కంటే తక్కువ కాలంలో నీరు ఖాళీ అవుతుంది. 15 నిమిషాల కంటే తక్కువ కాలంలో తలుపులు తెరుచుకుంటాయి.

* * *

సాగరగర్భ పరిశోధక కేంద్రం:


యుఎస్ వర్జిన్ ద్వీపంలో సెంట్ క్రోయిక్స్ ద్వీపానికి కొద్దిపాటి దూరంగా సాగర గర్భంలో యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వంవారు ఒక పరిశోధక కేంద్రాన్ని స్థాపించారు. పరిశోధకులు కాలపరిమితి లేకుండా లోతుగా అఘాతాలలో పరిశోధనలు చేయడానికి ఈ కేంద్రం సహకరిస్తుంది. 5.5 మిలియను డాలర్ల వ్యయంతో నిర్మింపబడిన 81 టన్నుల ఈ పరిశోధక కేంద్రంలో ఒకేసారి 6 మంది పని చేయవచ్చు.

* * *

ప్రపంచంలో మిక్కిలి పెద్ద దూరదర్శిని:

VLT అనే సంకేత నామంతో ప్రపంచంలో మిక్కిలి పెద్ద దూరదర్శినిని య్యూరప్‌లో సౌత్ యూరోపియన్ అబ్జర్వేటరీవారు అభివృద్ధి చేస్తారు. దీనికి వ్యయం సుమారు 277 మిలియను డాలర్లు అవుతుందని అంచనా వేయబడింది.

ఒంటె గంటకు 14.5 కి.మీ.లు ప్రయాణం చేయగలదు




ఎడారి ప్రదేశాలలో ఒంటె గంటకు 14.5 కి.మీ.ల వేగంతో ఒకే సమంగా 18 గంటలసేపు ప్రయాణం చేయగలదు. ఒంటె కాలు క్రింద మెత్తటి దిండువంటి పాదానికి రెండు పొడవైన గిట్టలు ఉంటాయి. ఒంటె నడిచేటప్పుడు ఈ మెత్తని దిండు విస్తరించుకుని ఇసుకమీద అణగి ఉంటుంది.

"కర్మల నెరిగి కర్మానుగుణమైన శరీరాన్ని ప్రసాదించి తదనుగుణమైన ఫలమును ఈయగల సమర్థుడు పరమాత్ముడు."

ఒత్తిడిని తగ్గించుకోవాలంటే?

స్త్రీలు, పురుషులు కూడా ఒత్తిడికి గురి కావచ్చు. మనిషి మానసికంగా తట్టుకో గలిగిన దానికంటే ఎక్కువ ఒత్తిడివల్ల విన్పత్తునకు దారితీస్తుంది. ఒత్తిడిని దరిచేర నీయకుండా జాగ్రత్త వహించాలి. అందుకు కొన్ని మంత్రసూత్రాలు:



• కారణం తెలుసుకో: ఒత్తిడి ఎందువల్ల కలుగుతోంది? ఎవరు అసలు దీనికి మూల కారణం? తెలుసుకో. జీవితంలో జరిగిన వివిధ సంఘటనలన్నీ సూక్ష్మంగా పరిశీలించి మూలం ఏదో గుర్తించు. నీ అంతట నీవే మాటిగా వాటి పరిష్కారానికి ఉపక్రమించడం ఉత్తమ మార్గం.

• నీ సంబంధాలను పరిశీలించుకో: అభిమానాన్ని పెంచుకుంటూ ఇతరులకు నీ అభిప్రాయాలను తెలియజెప్పి పరస్పర సహకారంతో మెలగడం ఎలా అనే విషయం విమర్శించుకో ఇతరులలోని మంచి అంశాలను గురించే ఆలోచిస్తూ వారిని ప్రేమతో అభిమానంతో ఆదరించడం అలవాటు చేసుకో.

• వెలకట్టుకో: నీ వాదాలన్నీ విజయ ప్రయత్నానికి సహకరించనక్కర్లేదు. ముఖ్యమైన విషయాలను గురించి మాత్రమే ప్రతివాదనకు పూనుకో. ఇతర సామాన్య విషయాలను వదులుకో.

• ఆశాభావం అలవరచుకో: ఆశాపూరితమైన ఆలోచనలకే మనస్సులో స్థానమివ్వాలి. జయం పొందలేదా? అపజయాన్ని గురించి మనస్సులో కలతపడిపోయి చింతించకు. నీవు ఇదివరకు పొందిన విజయాలను జ్ఞాపకం చేసుకో. దీనివల్ల ఆత్మగౌరవం పెరుగుతుంది.

సలహా తీసుకో సంకోచించకు మనస్సులో బాధపడిపోతూ నీలో నీవే కుమిలిపోవడం మంచిదికాదు. నీ బాధలు, నీ కష్టాలు

(22వ పేజీ తరువాయి)

కంపెనీ, సంస్థ, దాని వ్యవహారం మొదలైన విషయాలు అన్నీ తెలుసుకుని ఇంటర్వ్యూకి వెళ్ళు. దీనివల్ల ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి వీలు కలుగుతుంది. దానివల్ల వారి మనస్సుకు బాగా నాటుకుంటుంది.

ఆనందంతో అభినందిస్తూ నిష్క్రమించు. ఆర్డరు ఎప్పుడు ఇస్తారని ఎన్నడూ అడగవద్దు. ప్రతీ ఇంటర్వ్యూ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోడానికి ఒక అనుభవం.

—'పార్థా బుల్లెటిన్' సౌజన్యంతో

"నీలో దోషాలు ఉంచుకుని ఇతరుల దోషాలను చూపించే అధికారం నీకు లేదు."

ఇతరులతో చెప్పుకో. అలా చెప్పుతుంటే నీ గుండె బరువు తగ్గుతుంది. అవసరమైనప్పుడు నిపుణుల సలహా తీసుకో, దానివల్ల మంచి కలుగుతుంది సుమా!

* ఎదుటి వాడికి సహాయపడు ఎదుటి వారికి సహాయపడడానికి ప్రారంభిస్తే తాత్కాలికంగా నిన్ను గురించి నీవు మరచి పోతావు విశాల భావం ఏర్పడుతుంది యోచనవల్ల సంభవించే దిగులు, బరువు తగ్గుతుంది.

* ఒకసారి ఒకేపనికి పూనుకో: కాల ధర్మాన్ని పరీక్షించు. ఒకదాని తరువాత మరొకటి సెకండ్లు గడిస్తూంటాయి అయినా ఎంత శీఘ్రంగా నిమిషాలు, గంటలు దొర్లి పోతాయో గమనించావా? నీవు చేయవలసిన పనిని క్రమక్రమంగా ఏకాగ్రతతో పూర్తి చేయాలి. దీనివల్ల తక్కువ శ్రమతో అధికంగా నెరవేర్చగలుగుతావు తక్కువ శక్తి, వ్యయంతో ఎక్కువ పనిని సాధిస్తావు.

* విశ్రాంతి అలవాటు చేసుకో రోజంతా ఒకే వేగంతో ఒక పనిని ఎప్పుడూ ముగించలేవు. మధ్య మధ్య విశ్రాంతి తీసుకుంటూండు. కిటికీలోనుంచి బయట విశాల ప్రకృతిని పరిశీలించు ఆనందించు. విసుగు చెంది పోకుండా ఉపయోగకరమైన పనిలో ఆసక్తిని పెంచుకో.

* వ్యాయామం: దీర్ఘకాలం పాటు మానసిక శ్రమ తరువాత శారీరక వ్యాయామం ముఖ్యం. ఆ తరువాత ఇష్టమైన మంచి గ్రంథం చదవడానికి ప్రారంభిస్తే విశ్రాంతి కలుగుతుంది. ఎంతో హాయిగా ఉంటుంది.

* ప్రశాంతంగా ఉండడం నేర్చుకో: పరిస్థితులను సరిగా అవగాహన చేసుకుని అంచనా వేసుకుని నిశ్చింతగా ఉండటం నేర్చుకోవాలి. ధ్యానం, యోగం అభ్యాసం చేసుకుంటే విశ్రాంతిగా ఉండటం సులభంగా నేర్చుకోవచ్చు.

—'క్రిష్టోఫర్ న్యూస్ నోట్సు' సౌజన్యంతో

దోషరహితమైన యాజమాన్యం



* నిర్దాక్షిణ్యంగా విమర్శలను అమలు పరచుట.
* దీర్ఘదృష్టితో నిర్వహణ యోజనను ఏర్పరచుట.
* నిర్వహణను హేతుబద్ధము చేయుట.
* అధికార వికేంద్రీకరణ చేయుట.
* మానవ మర్యాదను గౌరవించుట.
* విషయ పరిష్కారాలకు ఒక మాసం కాలపరిమితి ఇచ్చుట.
* ప్రజా సంబంధ నిర్వహణకు సాంకేతిక నిపుణులను వినియోగించుట.
* కుశలతకు తగిన గుర్తింపు ఇచ్చుట.

''మనం చేసే కర్మగానీ, జ్ఞానంగానీ, భక్తిగానీ భగవత్ ప్రాప్తికి సాధనములు కావు. భగవానుడే సాధనము.''

కాయగూరలు - దోస

రాఘవేంద్రరావు

దోస జన్మస్థానం భారతదేశం. భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన కూర జాతులలో ముఖ్యమైనవి దోస, వంగ, అవాలు, అలచందలు. నిమ్మకు నీరెత్తినట్టుగా నిశ్చింతగా ఉండే వారిని ఆంగ్లభాషలో 'As cool as a cucumber' అంటారు.



దోస లేక కుకుమిస్ సటివస్ (cucumis sativus) బంగాళా సముద్రపు ఈశాన్య ప్రదేశాల నుంచి హిమాలయ కొండలదాకా సహజరూపంలో బాగా విస్తారంగా పండేది అని విశ్వసిస్తారు.

ఇంగ్లీషులో cucumber అనే పేరు లాటిన్ cucumis నుంచి ఏర్పడింది. కానీ జర్మను భాషలో గుర్కె (Gurke), గ్రీకు భాషలో ఆగ్గొరియా (Aggouria) అనే పదాలు ప్రాచీన ఆర్యభాషనుండి ఏర్పడ్డాయి. చరిత్రకు పూర్వం ఈ దోస పశ్చిమ దేశాలలో ప్రవేశించింది. దీనికి తగినట్టు దోసకి ప్రాచీన ఆర్య. గ్రీకు, లాటిన్, అరబిక్, అర్మీనియన్ భాషలలో పేర్లు ఉన్నాయి.

2 వ శతాబ్దం బిసిలో చైనాలో ఇది ప్రవేశపెట్టబడింది. ఇక్కడ నుంచి ఇది ఉత్తర ఆఫ్రికా. ఇటలీ, గ్రీస్ మరియు ఆసియా మైనర్ ప్రదేశాలలోకి క్రీస్తుయుగం ప్రారంభం అయిన తరువాతే ప్రవేశించింది.

రోము చక్రవర్తి టైబీరియస్‌కి దోస అంటే మిక్కిలి ప్రీతి. దోస లేకుండా అసలు అన్నం తినేవాడు కాదుట. ఫ్రెంచి

అపూర్వ సాదృశ్యాలు

1769 లో నెపోలియన్ జన్మించాడు. 1889 లో హిట్లరు జన్మించాడు.

(129 సం.ల తేడా)

1804 లో నెపోలియన్ ఎన్నుకోబడ్డాడు. 1933 లో హిట్లరు ఎన్నుకోబడ్డాడు.

(129 సం.ల తేడా)

1809 లో నెపోలియన్ వియన్నా (ఆస్ట్రియా) ను స్వాధీనం చేసుకున్నాడు. 1938 లో హిట్లరు వియన్నాను స్వాధీనం చేసుకున్నాడు. (129 సం.ల తేడా)

1812 లో నెపోలియన్ సోవియట్ యూనియన్‌పై దండెత్తాడు. 1941 లో హిట్లరు సోవియట్ యూనియన్‌పై దండెత్తాడు. (129 సం.ల తేడా)

1816 లో నెపోలియన్ వాటర్లూలో ఓడింపబడ్డాడు. 1945 లో హిట్లరు బెర్లిన్‌లో ఓడింపబడ్డాడు. (129 సం.ల తేడా)

"ఉపక్రమించే విధానాన్ని తెలుసుకుంటే నేగాని, కార్యసాధనాన్ని విరమించుమని భారాన్ని ఎత్తలేము."

రాజు చార్లేమాగ్నేకూడా దోస అంటే ఎంతో ఇష్టపడేవాడు. తన తోటలలో వీటిని పెంచ మని శాసించాడు. అమెరికాలో క్రిస్టఫర్ కొలంబస్ ఇతర కాయగూరలతో పాటు దీనిని కూడా ప్రవేశపెట్టాడు. ఇతడే దీనిని హైటి మరియు ఇతర ద్వీపాలలో ప్రవేశ పెట్టాడు.

ఈనాడు దోస అతి విస్తారంగా యూరప్ఫు ఉత్తర ప్రదేశాలలోను, ఇంగ్లండులోను సాగు చేయబడుతూంది. ముఖ్యంగా ఇంగ్లం డులో సుమారు రెండు అడుగులు - పొట్ల కాయలా పెరిగే రకం ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో ఇతర పంటలతో కలిపి మిశ్రణ పైరుగా పండిస్తారు. ఇంటి దొడ్లలో కూడా పెంచుతారు. దీనిని తమిళనాడులో వెళ్ళేరి కాయ అని, కర్ణాటకలో సౌతేకాయ అని, ఆంధ్రలో పందిరి దోస, కూర దోస అంటారు. దోసలో సున్నము, భాస్వరము, ఇనుము, థయామిన్, రిబోఫ్లావిన్, నియాసిన్ వంటి పోషకాంశాలు ఉన్నాయి. తాజాగా ఉండే దోస ఎప్పుడూ గట్టిగా, ఆకుపచ్చగా, పొడవుగా ఉంటుంది.

ఇదిగాక ఆంధ్రదేశంలో పెరిగే బుడమ దోస, నక్కదోస, పసుపుపచ్చని గుండ్రని కాయలు ఊరగాయకు చాలా శ్రేష్ఠము. ఆంధ్రదేశంలో దోసఆవకాయ చాలా ప్రసిద్ధి. బుడమ దోసకాయలు ముక్కలుగా తరిగి ఎండబెట్టి బుడమవరుగు తయారుచేసి ఉప యోగిస్తారు. గింజలు చాలా రుచిగా ఉంటాయి. గింజలు ఎండబెట్టి దోరగా వేయించి సంబారు ద్రవ్యాలు కలిపి పొడి చేసుకుంటారు.

ఒకే ఒక బిందువు!



ఒకే ఒక నీటి బిందువును చూసినప్పటికి [illegible] అహా ఏమి అద్భుతం అనిపిస్తుంది. రెండు వాయువులు మాత్రమే చేరి ద్రవ రూపంగా మారడమేకాదు. ఆ ద్రవరూపంగా మారిన నీరు మూడు అవస్థలను పొందు తూంది. ద్రవరూపంగా ఉండి మనకు దాహాన్ని తీరుస్తుంది. ఆవిరి రూపంలో ఇంజనులను త్రిప్పగలిగిస్తుంది. మంచు గడ్డగా ఉండి ఆహారపదార్థాలను నిల్వ చేస్తుంది.

ప్రతి అణువులోను [illegible] మారదు. ఒకే [illegible] సంయోగంతో ఉంటుంది. [illegible] నీరు [illegible] మూడు రూపాలలో ఉంటుంది. జేమ్స్‌వాట్ 1769 లో స్టీమ్ ఇంజన్ను ప్రవృద్ధిచేసి ఆవిరిశక్తిని ప్రదర్శించాడు. [illegible] ఆ ఆవిరిశక్తి [illegible] [illegible] సృష్టించినప్పటి నుండి ఉంది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మంచుగడ్డ ఉంది.

"విరహములో ఉన్నప్పుడు అధికమైన
ప్రేమ ఉన్మాదముగా కనిపించడం సహజం."

భూమిమీద నీరు - దాని పరిస్థితులు

మొత్తం భూతలం మీద నీటి పరిస్థితి ఎప్పుడూ స్థిరంగానే ఉంటుంది, మారదు. మన భూమిమీద మూటికి రెండువంతులు నీరు ఆవరించుకుని ఉంది. ఇంత బ్రహ్మాండంగా నీరు ఉన్నప్పటికీ మూడవ వంతు భూతలం మీద నివసించే ప్రాణికోటికి ఈ నీరు సరిపోవడం లేదంటే వింతగానే కనిపిస్తుంది.

మన భూతలంమీద మొత్తం నీటిలో సుమారు 97.2 శాతం ఉప్పునీరు. 2.8 శాతం మాత్రమే మంచినీరు లభిస్తుంది. దీంట్లో 2 2 శాతం భూమిపైన జలాశయాలలో లభిస్తుంది. 0.6 శాతం భూగర్భ జలాలుగా లభిస్తున్నాయి. భూతలంపైన లభించే 2.2 శాతం మంచినీటిలో 2.15 శాతం హిమానీ నదములుగాను, ఐస్‌కాప్స్‌గాను, 0.01 శాతం మాత్రమే చెరువులలోను, ప్రవాహాలలోను లభిస్తూ మిగిలిన 0 04 శాతం ఇతర రూపాలలో లభిస్తూంది.

భూగర్భ జలాలుగా నిల్వ ఉంటూన్న 0.6 శాతం నీటిలో 25 శాతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పొదుపుగా లభింపచేసుకోవచ్చు. భారతదేశంలో కావలసినంత మంచినీటి వనరులు ఉన్నప్పటికీ త్రాగే మంచినీటికి అనాడు ఈనాడు కూడా ఎద్దడి ఉంటూనే ఉంది.

భారతదేశంలో నాలుగు పెద్ద నగరాలలోను నీటి అవసరాలకు, సరఫరాకు ఎక్కడా పొందిక కుదరడంలేదు. ఢిల్లీలో తలసరి 300 లీటర్లు నీరు దొరుకుతుంటే, కలకత్తాలో 131 లీటర్లు, బొంబాయిలో 125 లీటర్లు, మద్రాసులో 70 లీటర్లు మాత్రమే దొరుకుతున్నాయి.

భారతదేశంలో 78.2 శాతం గ్రామీణ ప్రజల పరిస్థితులు ఇంతకంటె ఏమాత్రం మెరుగ్గాలేవు. సుమారు 2.31 లక్ష భారతీయ గ్రామాలకు ఒక్క నీటి ఆధారం కనిపించదు. భారతదేశంలో నీటికి ఇంతటి తీవ్ర సంక్షోభాన్ని రెండు విధాలుగా ఉద్యమాలు సాగించి అరికట్టుకోడానికి సాధ్యం అవుతుంది. మొట్టమొదట ఇప్పుడు ఉన్న బావులకు నిలువుగాను, అడ్డంగాను బోరుచేయవలసి ఉంటుంది.

భారతదేశంలో ఒక్కటి ఐశ్వర్యవంతమైన దేవాలయం

[illegible]

"అనుభవింప దగని విషయాలను చూచి అనుభవింపదగినవని భ్రమించి వానికై ప్రాకులాడి మానవుడు బంధంలో పడతాడు."

రెండవ విడతగా భూగర్భ జలాలను పొందుటకు సామూహిక వనాలు మరియు వ్యవసాయాత్మక అడవుల పెంపకం వంటి దీర్ఘ కాలిక ప్రణాళికలను చేపట్టాలి.

నీరు పుష్కలంగా లభించేవారు నిత్య జీవితంలో పొదుపును అనుసరిస్తే ఎంతో సహాయం చేసినవారవుతారు. నీటి కొళాయి ఎప్పుడూ మూసే ఉండాలి. నీరు రానప్పుడు కూడా. ఇంట్లో ఉపయోగించిన నీటిని మాత్రమే పెరటితోటలకు దొడ్లో మొక్కలకు ఉపయోగించాలి. కారిపోవడంవల్ల గానీ, కొద్దిగా తెరిచిన కొళాయివల్ల గానీ సెకండుకి ఒక్కొక్క బొట్టుగా నీరు వ్యర్థమైనా 24 గంటలలో ఇది 43 లీటర్లు అవుతుంది: ఇది రోజుకి తలసరి అవసరమైన నీటికంటే కూడా అధికం. సరిగా మూయని కొళాయినుండి ఇంత నీరు వ్యర్థమైతే ఇంక తెరచి ఉన్న కొళాయిలో నుంచి ఎంత నీరు పోతుందో!

మనకు ఉపయోగపడే మొత్తం నీటిలో 38 శాతం ఆవిరై పోతుంది. చెరువులు లోతుగా త్రవ్వడం వల్ల ఆవిరైపోకుండా కొంతవరకు అరికట్టవచ్చు. బావులకు, పంట కాలువలకు మూతపెడితే నీరు ఆవిరి అవటం కొంతవరకు తగ్గుతుంది.

రిజర్వాయరులకు, చెరువులకు, కాలువలకు ప్లాస్టిక్ లైనింగ్ ఇస్తే తక్కువగా లభించే నీటికి పొదుపు ఏర్పడుతుంది.

కరువు ఏర్పడ్డ ప్రదేశాలలో ప్రజలకు అమూల్యమైన నీటి పొదుపు ఆవశ్యకతను గురించి చెప్పాలి.

—'కన్సోర్షియమ్ ఆన్ రూరల్ టెక్నాలజీ, ఢిల్లీ' సౌజన్యంతో

1768లో లండన్‌లో మొట్టమొదటి ఆధునిక సర్కస్ ప్రారంభింపబడింది

1768లో మొట్టమొదట లండన్‌లో ఆధునిక సర్కస్ ప్రారంభింపబడింది. ఫిలిప్ ఆస్ట్లే అనే సర్కస్ స్వంతదారుడు ట్రిక్ రైడింగ్, రోప్ డాన్స్ మొదలైన సాహసకృత్యాలతో ప్రేక్షకులను ముగ్ధపరిచాడు. అతి త్వరలోనే రష్యా, యునైటెడ్ స్టేట్స్ సర్కస్‌లను ప్రారంభించాయి. పి.టి. బార్నమ్ ప్రవర్తించిన "గ్రేటెస్ట్ షో ఆన్ ది ఎర్త్" బఫెలో బిల్స్ యొక్క "వైల్డ్ వెస్ట్ సర్కస్" యునైటెడ్ స్టేట్స్‌లో ఆనాడు ప్రసిద్ధిపొందిన పెద్ద పెద్ద సర్కస్‌లు. ఇప్పుడిప్పుడు బ్రిటన్‌కు చెందిన బిల్లీస్మార్ట్, ఆస్ట్రేలియా బుల్లెన్స్, మాస్కో స్టేట్ సర్కస్, చైనీస్ స్టేట్ సర్కస్ ఎంతో ప్రసిద్ధి పొందాయి.

"జాతిచేతను, ఐశ్వర్యముచేతను, విద్యచేతను గొప్పయయినవారు తక్కువవారితో అరమరిక లేక ఉండుట సౌశీల్యం."

అవీ-ఇవీ

ఇప్పుడు పుట్టబోయే ప్రతీ బిడ్డకి 0.08 హెక్టేరుల భూమి అవసరం:

ఇప్పుడు పుట్టబోయే ప్రతీ బిడ్డకి ఇల్లు కట్టుకోడానికి, రోడ్డు వేసుకోడానికి, అవసరం లేని వ్యర్థపదార్థాలను విసర్జించడానికి, విద్యు



చ్ఛక్తి సరఫరాకి మరియు ఇతర అవసరాలకి 0.08 హెక్టేరుల భూమి కావలసి ఉంటుంది. ఆహారం పండించుకోడానికి 0.4 హెక్టేరుల భూమి అవసరం ఉంటుంది. దీనికి విరుద్ధంగా ఇప్పటికే కేరళలో వ్యక్తికి 0.1 హెక్టేరుల మాత్రమే లభిస్తోంది.

* * *

సరస్వతీదేవిని జపానులో 'బెన్‌జాయిటెన్' అంటారు:

కలకత్తాలో సెంటర్ ఆఫ్ జపానీస్ స్టడీస్ డైరెక్టరు డా. డి. ఎన్. భక్తి చెప్పిన దాని ప్రకారం 538 ఎ డి లో బౌద్ధంతోపాటే హిందూ వేల్పులు మరియు దేవతల బొమ్మలు జపానులో ప్రవేశించాయి. సౌభాగ్యానికి చిహ్నమైన లక్ష్మి చిత్రం జపానులో చాలా ప్రసిద్ధి పొందింది విద్యాధిదేవత సరస్వతిని వారు బెంజాయిటెన్ (Benzaiten) అంటారు. జపానులో ఇప్పటికీ నశించి పోకుండా ఉన్న ప్రాచీన చిత్రపటము ఇంద్రుని పటము. దీనిని తెయ్‌షాకు - టెన్ (Taishaku - ten) అంటారు.

* * *

మొట్టమొదటి పిల్లల వార్తా పత్రిక:

ప్రత్యేకంగా పిల్లలకోసం మొట్టమొదటి వార్తాపత్రిక ఫ్రాన్స్‌లో ఒక సంవత్సరం క్రితం ప్రారంభమైంది. 'లి జర్నల్ డెస్ ఎన్ఫాంట్స్' (Le Journal Des Enfants) అనే ఈ పత్రిక బాగా ప్రవృద్ధిపొందుతూంది.

* * *

ప్రపంచంలో 6,50,000 సహకార సంఘాలు:

ప్రపంచం అంతటా మొత్తం 800 మిలియను సభ్యులుగల 6,50,000 సహకార సంఘాలు నిర్వహించబడుతున్నాయి. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలో 12 మిలియను మంది సభ్యులు సహకారోద్యమాన్ని ఒక పెద్ద ఆర్థిక, సామాజిక సంస్థగా కొనసాగిస్తున్నారు. 3,500 రెయ్‌ఫైసెన్ మరియు వోల్క్స్ బాంకులు 20,000 బ్రాంచీలను

"మోక్షం జ్ఞానంవల్ల, జ్ఞానం భక్తివల్ల,
భక్తి నిష్కామకర్మవల్ల కలుగుతున్నాయి."

నదుపుతున్నాయి. ఇదే యూరప్‌లో 20 మిలియను ఖాతాదారులకు సేవలు చేస్తున్న బ్రహ్మాండమైన బాంకింగ్ విధానము.

—'జర్మన్ ఫీచర్స్' సౌజన్యంతో

* * *

ఒకటన్ను బొగ్గును కాల్చినప్పుడు:

గాలి ప్రవేశించని ఓవెన్ (కొలిమి) లో ఒకటన్ను బొగ్గును కాల్చినప్పుడు 1,300 మొదలు 1,500 పౌండ్ల కోక్ (coke), 8 మొదలు 10 గాలనుల కోల్ తారు, 3½ గాలనుల నూనె, 18 మొదలు 24 పౌండ్ల ఇతర రసాయనిక పదార్థాలు, 9,500 మొదలు 11,500 ఘన అడుగుల కోల్‌గాసు లభిస్తాయి.

* * *

ప్రపంచంలో రెండుప్రక్కల సంకేతాలు గల ఒకే పతాకము:

ప్రపంచంలో దక్షిణ అమెరికాలోని పెరుగ్వే జాతీయ పతాకానికి రెండుప్రక్కల సంకేతాలు ఉన్నాయి. ఒకప్రక్క కోశాగారపు సీలు, మరోప్రక్క బాడ్జి ఉంటుంది.

* * *

ప్లాస్టిక్ శిథిల నిరోధకము:

యుఎస్ఏలో ముఖ్యంగా ఆహార పదార్థాలు పాకింగ్‌కి ప్లాస్టిక్‌ను ఇకమీదట వాడకుండా ఉండడానికి తీవ్రయోచనలు కొనసాగుతున్నాయి. యుఎస్ఏలో తుక్కును మరియు ఇతర వ్యర్థ పదార్థాలను పారవేయడానికి ఎక్కడా అనువైన స్థలం కనిపించక ఒక పెద్ద పరిష్కార సమస్యగా పరిణమించింది. దీనికి ప్లాస్టిక్ సంచులు ఇతర ప్లాస్టిక్ సామానులు మరో బెడదగా ఏర్పడ్డాయి. ప్లాస్టిక్ సులభంగా చెడిపోదు. శిథిలం కాదు. కాగితాలు, గాజు లేక అల్యూమినియంలాగా తిరిగి ఉపయోగానికి వీలుగా ఉండదు. వ్యర్థంగా పారవేసిన ప్లాస్టిక్ పదార్థాలవల్ల కాలుష్యాలు ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయి. PVC ని మంటబెట్టి తగలబెడితే డయాక్సిన్ (Dioxin) వంటి విషపదార్థాలు ఏర్పడతాయి.

—'పిఇఇ-ఎన్ఎఫ్ఎస్' సౌజన్యంతో

ఉల్లాసంగా ఉండడం నేర్చుకో



ఎప్పుడూ ఉల్లాసవంతంగా ఉండడానికి ప్రయత్నించు. స్వంతానికైతే ఎంతో లాభం పొందుతావు. ఇతరులకి ఎప్పుడూ నీవు ఎంతో సంతోషం ఇవ్వగలుగుతుంది. సమాజంలో గౌరవప్రతిష్ఠలు పెంపొందడానికి సహకరిస్తుంది. అందరూ నిన్ను [illegible] అనుసరిస్తారు. మిత్రులు, సన్నిహితులు ఎంతో [illegible] అభినందించినా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలుగుతుంది.

"లోకాభిప్రాయం ప్రజలకు కనిపించని రథం."

ఆయుర్దాయం పెంచుకోవాలంటే?

ఆయుర్దాయం పెంచుకోడానికి క్రొత్త 'వాజీకర రహస్యం' కోసం మీరు ఎదురు చూస్తున్నారా? ఈమధ్య అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు దీర్ఘాయుష్షుమీద పరిశోధనలుచేసి ఈ రహస్యాలను బయటపెట్టారు.



* జీవితంలో సంభవించే ధక్కా మొక్కీలను సర్దుకుంటూ సరిపుచ్చుకో.
* దీర్ఘకాలంపాటు తీవ్రంగా యోచనచేసి మానసిక ఒత్తిడి కలిగించుకోవద్దు.
* బయట వ్యాపకాలు అభివృద్ధిచేసుకో.
* జీతానికో లేక జీతం లేకుండానో ఏదో ఒక సంఘసేవ చేస్తూండు.
* మితంగా తింటూ ఆనందంగా అనుభవించు.

పరిశోధకుల ప్రకారం జీవితంలో ఆయుష్షును అభివృద్ధిచేసుకోడానికి సహకరించే కిటుకులు

* ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర ఎంతైనా అవసరం. ముసలితనం వస్తూన్నకొద్దీ నిద్ర ఎక్కువగా అవసరమై ఉంటుంది.
* తృప్తిలేనిదాని కోసం ఆశపడిపోకుండా ఉన్నదాంతో సంతృప్తిగా ఉండడం అలవాటుచేసుకోవాలి.
* అన్నిటికంటే ముఖ్యం శత్రువులతో పోరాడడానికి ప్రయత్నించకుండా నిగ్రహించి వశం చేసుకోవాలి.
* దీర్ఘాయువు అనేది ఆకస్మాత్తుగా లభించేది కాదని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వారు 100 సంవత్సరాల వృద్ధుల మీద సలిపిన పరిశోధన సారాంశం. వారి యౌవ్వనానికి కారణం అడిగితే విశ్రాంతిగా ఉండటం, హాస్యధోరణి అలవాటు చేసుకోడం, ఎప్పుడూ ఏదో వ్యాపకం పెట్టుకుని విర్విరామంగా ఉండడం అని చెప్పారు.

— 'హోమ్ టాపిక్స్' సౌజన్యంతో

పాఠకుల అభిప్రాయాలు

[illegible]

"రూపానికి చెందిన భాష అవ్యక్తమైతే అదే మౌనం అవుతుంది."

కలం స్నేహితులు

[మీ పేరు, వయస్సు, చిరునామా, హాబీలు ఈ శీర్షిక క్రింద ప్రచురింపబడాలంటే తగిన వివరాలతో సహా రూ. 5/-లు మనియార్డరు ద్వారా పంపండి. — సంపాదకుడు.]

1. గండి శ్రీనివాసరావు, S/o వీర్రాజు, రాజనగరం, తొబెలా వయా, 533 294.

సైన్స్ చదవడం, సంగీతం.

2. కోసూరి శ్రీనివాసరావు, 22 సం.లు., రూమ్ నెం. 63, కృష్ణా హాస్టల్, రీజినల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, (ఎన్.సి.ఇ.ఆర్.టి) మైసూరు-570 006.

ప్రకృతి ఆరాధన, వ్యాసరచన, మానవతావాదం.

3. మాదాబత్తుల అప్పారావు, 22 సం.లు., S/o ఎమ్ నారాయణమూర్తి, గైరమ్మగుడి వీధి, పెద్దపూడి, కాకినాడ తాలూకా (తూ.గో. జిల్లా) 533 006.

హాస్యం, కలం స్నేహం, వ్యాపార ప్రకటనల సేకరణ.

4. జె. అసిఫ్ హుస్సేన్, బి.ఏ., 23 సం.లు, S/o జె. సాదిక్ హుస్సేన్, (ఎ.పి.టి.ఒ. రిటైర్డ్), 10/198 సుందరాచార్యుల వీధి, ప్రొద్దుటూరు, (కడప జిల్లా) 516 360.

ప్రకృతి ఆరాధన, కలం స్నేహం, ప్రేమను ఆరాధించడం.

5. ఎమ్ రవీందర్, S/o ఆంజనేయులు, గ్రామము మరియు పోస్టు తక్కపల్లి, సిద్దిపేట తాలూకా, (మెదక్ జిల్లా) 502 103.

కలంస్నేహం, పుస్తక పఠనం, క్రికెట్ ఆడటం.

6. ఎమ్. రాజు, బి.ఎస్‌సి., మొదటి సంవత్సరం, 19 సం.లు నారాయణరావు పేట గ్రామము, అమలపాడు పోస్టు, పూండి (ఆర్ ఎస్) (శ్రీకాకుళం జిల్లా) 532 218.

చిత్రలేఖనం, పత్రికలు చదవడం, ప్రకృతి ఆరాధన

ముఖమే ఆనందనిలయం!



ఎంత ఆశ్చర్యం! ఏదో ఒక మాటకి, చూపుకి ముఖం పెద్దదై బుగ్గలు ఎరుపు బారతాయి. ఎర్రబారటం అనే అపూర్వశక్తి మానవ శరీరంలో ఒక్క ముఖానికే ఉండటం మరింత ఆశ్చర్యకరం. సిగ్గుతో, భయంతో ముఖమే ఎర్రబడుతుందిగాని కాళ్ళు చేతులు ఎర్రబడవు. ముఖమే ఆనందనిలయం.

—సౌరా అస్లిన్

"జన్మ లేనివాడు వెన్నో రూపములలో జన్మించుచున్నాడు."

—యజుర్వేదము.

నవ్వు - ప్రకృతి ప్రసాదించిన ఔషధం

ఎలిజబెత్ జోహాన్‌సేన్

'నవ్వు అన్ని విధాలైన శారీరక మరియు సులభంగా కుదరని మానసిక రోగాలకు బ్రహ్మాండమైన ఔషధం. చైతన్యవంతంగా శరీరంలో నివారక గుణాన్ని ప్రవృద్ధి పరచి నీ ఆరోగ్యాన్ని సహజంగా పెంచుతుంది' అన్నాడు న్యూయార్క్ హాస్పిటల్‌లో డా. కె షాపిరో.



ఎంతో మంది నవ్వుతో ఆరోగ్యవంతులై క్షేమంగా ఉన్నవారిని ఫ్లొరిడాకు చెందిన డా. రేమండ్ మూడీ తన 'లాఫ్ ఆఫ్టర్ లాఫ్' అనే గ్రంథంలో పేర్కొన్నాడు.

స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలో డా. విలియం ఫ్రై 'నవ్వువల్ల కడుపులోను, హృదయంలోను మరియు భుజాలలో ఉన్న కండరాలు ముడుచుకుంటాయి. గుండె మరియు నాడీ రేటు పెరుగుతుంది. స్థిరమైన ఊపు ఏర్పడుతుంది' అని వివరించాడు.

"హాస్యంవల్ల శరీరంలో రక్తం పొంగి మాతనోత్సాహంతో ఏ పనైనా చేపట్టడానికి వీలు కలుగుతుంది. కడుపు ఉబ్బేటట్టు నవ్వితే లోపల కదలిక బయలుదేరుతుంది. బయట నడక అవసరంలేదు." అని రాబర్ట్ బర్టెన్ తన ఎనాటమీ ఆఫ్ మెలాంకలీ అనే పుస్తకంలో వివరించారు ఈనాడు ఒత్తిడి తీవ్రమైన అనారోగ్య సమస్యగా ఏర్పడింది. ప్రకృతి చూపిన చికిత్సను నిర్లక్ష్యం చేయగలమా!

నవ్వి ఆయుర్దాయాన్ని పెంచుకుందాం!

—'హెరాల్డ్ ఆఫ్ హెల్త్' సౌజన్యంతో

మొట్టమొదటి అంతర్జాతీయ సాగర గర్భ ఆప్టికల్ ఫైబర్ కేబిల్

ఆప్టికల్ ఫైబర్ ఆధారంతో క్రొత్త టెలిఫోన్ వార్తాప్రసారం 1984 లో బ్రిటన్‌లో కనుగొనబడింది. మనిషి వెంట్రుక కంటే చాలా సన్నిగంగా ఉండే ఈ ఫైబర్‌తో రూపొందించబడిన కేబిల్స్ ఎనిమిది పరిష్కార్ల టెలివిజన్ చానల్స్‌గానీ లేక 10,000 టెలిఫోన్ వార్తలను గానీ ప్రసారం చేస్తుంది. 1988 లో మొట్టమొదట అంతర్జాతీయంగా సాగర గర్భ ఆప్టికల్ ఫైబర్ కేబిల్ బ్రిటన్ టెలికామ్ (BT) వారు బ్రిటన్‌ను బెల్జియంతో కలుపుతూ వేశారు. బ్రిటన్ టెలికామ్ వారు బ్రిటన్‌లో అన్ని పెద్ద నగరాలకు 1990 కి ఆప్టికల్ ఫైబర్ కేబిల్స్‌తో సంబంధాన్ని ఏర్పాటు చేస్తారు.

"జీవులను తరింప జేయుటకు పరమాత్మ దృఢప్రయోడు."

ఒక యువకుడు కావాలి

ప్రపంచానికి మీరు అవసరం. ప్రపంచంలో ప్రతీ వ్యక్తికి, ఉద్యోగానికి ప్రతీ పనికి ఒక శాశ్వతమైన ప్రకటన 'ఒక యువకుడు కావాలి' - జన సమూహంలో వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోనివారు, మంచి విశ్వాసం,



ధైర్యం, ఉత్సాహం కలవారు, లోకం అంతా 'ఔను' అని చెబుతున్నా 'కాదు' అని చెప్పగల ధైర్యవంతుడు కావాలి.

తన ఉద్యోగంలో ఆత్మాభివృద్ధి విద్య, సంస్కృతి, పౌరుషం, నేర్పు, నైపుణ్యం, శీలం, పురుషత్వం పెంపొందించుకునేవారు కావాలి. ధైర్యహీనులు ప్రపంచానికి అవసరంలేదు.

విశాల దృక్పథం గల వివేకవంతుడు విషయాలను పరిపూర్ణంగా గ్రహించగల శక్తి కలిగి ఉండాలి. సామాన్య పరిజ్ఞానాన్ని సిద్ధాంతాలతో జోడించగల కుశాగ్రబుద్ధులు కావాలి. ప్రత్యక్షంగా నిత్యజీవితానికి కళా

చేసుకున్న వారికి చేసుకున్నంత

మరో ఊరికి బదిలీ అయిన ఉద్యోగస్తుడు ఒకడు అక్కడకు వెళ్ళి ఈ ఊళ్ళో జనం ఎలా ఉంటారని ఒక వృద్ధుణ్ణి ప్రశ్నించాడు. ఆ వృద్ధుడు 'మీ ఊళ్ళో జనం ఎలా ఉంటా'రని ప్రశ్నించాడు. తన ఊరిలో జనం మంచివారు కాదని, లోభులని, అత్యాశ గలవారని, ఉపకార బుద్ధి లేనివారని వివరించి చెప్పాడు. అటువంటి వారే ఇక్కడ నివసిస్తున్నారని వృద్ధుడు చెప్పాడు.

అదే ఊరికి బదిలీఅయి వచ్చిన మరో ఉద్యోగస్తుని అతని ఊరిలో జనం ఎటువంటివారని వృద్ధుడు ప్రశ్నించాడు. దానికా ఉద్యోగి తన ఊరిలో జనం ఎంతో మంచివారని, స్నేహభావంతో ఉంటారని, పరస్పరం ఆదరోపచారాలు చేసుకుంటారని చెప్పాడు. నాయనా, ఈ ఊరిలో జనం కూడా అలాంటివారేనని వృద్ధుడు అతడితో చెప్పాడు.

నీ యౌవనమునకు నీవే. నీవు ఎలా ఆలోచిస్తే అలా ఉంటావు. ఆరోగ్యవంతమైన యౌవనం ఉంటే నీవు ఆరోగ్యంగా ఉంటావు. నిరాశ చెందకుండా అంతా మంచికే అన్న ఉన్నత ఆశయంతో సృజనాత్మకంగా జీవించు. చేసుకున్న వారికి చేసుకున్నంత.

"పిల్లలరాజ్యం స్వర్గంతో సమానం."

ఖాల విద్యవల్ల పనికిరానివాడుగా మారని సామర్థ్యంగలవాడు గౌరవ ప్రతిష్ఠలు అమూల్యమని విశ్వసించేవారు కావాలి.

వాంఛలను చంపుకున్న గిడస బారిన కటిక సన్యాసి కాదు. సజీవ చైతన్యంతో కళకళలాడే ఉత్సాహవంతులు, సంకల్ప బలంతో మనోభావాలను సునిశితం చేసుకున్నవారు. అతి సుకుమారమైన చైతన్యానురక్తుల, ప్రకృతి లేక కళలో సౌందర్యబోధ కలిగించుకున్న రసజ్ఞులు రస పిపాసులు, తనవలెనే ఇతరులను గౌరవించగలవారు, కావాలి.

ప్రపంచానికి కావాలి విస్తృత విద్యా పరిజ్ఞానంగల విద్యావంతులు. సంస్కృతితో, విశాలమైన మనోభావనలతో సూక్ష్మమైన వివేచనా నైపుణ్యతగల బుద్ధిశాలులు, హస్త కౌశలం, తీక్షణమైన దృష్టి, సున్నితమైన హృదయం, ఉదారబుద్ధి గల సత్యసంధులు కావాలి.

ప్రపంచం ఇటువంటి పురుషుల కోసం స్త్రీలకోసం ఎదురుచూస్తూంది. యుఎస్ఎ ప్రెసిడెంట్ గార్ఫీల్డ్ బాలుడుగా ఉన్నప్పుడు నీ ఆశయం ఏమని అడిగినప్పుడు 'మొట్టమొదట నేనొక సంపూర్ణ మానవునిగా రూపొందాలి. నేను దానిలో విజయం పొందలేకపోతే జీవితంలో ఏ రంగంలోను విజయం సాధించలేను' అన్నాడు. కాబట్టి యువతీ యువకులు వాస్తవమైన స్త్రీ పురుషులుగా ముందు గౌరవం పొందాలి. అదృష్టదేవత ఇష్టమొచ్చినట్లు నిన్ను ఒకచోటు నుంచి మరో చోటుకు మార్చవచ్చు. అయినా నీవు ఉండేచోటే నీవు ఉంటావు.

మార్పులేకపోవడం ప్రకృతిధర్మం



మార్పు లేకుండా ఒక తీరుగా ఉండడం కూడా ప్రకృతి ధర్మమే. ఏ మార్పు లేకుండా సూర్యభగవానుడు ప్రతిరోజూ ఒకే రీతిగా ఉదయిస్తూంటాడు. ఈ సూర్యుడు ఒకరోజు సమ్మెచేసి ఉదయించకపోతే లోకం అల్లకల్లోలం అయిపోతుంది.

పరిపోషించే పరిణామమూ ఉంది. నశింపజేసే పరిణామమూ ఉంది. అనవసరమైన పరిణామం చైతన్యవంతమైన ఉత్సాహాన్ని కలిగిస్తుంది. చిత్రకారుడు తన పనిలో ఎంత మాత్రం శ్రమ చెందడు. నూలు వడికేవాడు ఏ శ్రమలేకుండా నిరంతరంగా నూలు వడుకుతాడు. స్పందన జనింపజేసే శక్తిస్వాస్థ్యానికి ఆనందామృతాన్ని పొందుతాడు. — మహాత్మాగాంధీ

"'సత్యమేవ జయతే'—సత్యమే జయిస్తుంది."

ప్రచారానికి బదులుగా కుటుంబానికి 350 చొప్పున చెట్ల నాటుడల 72 లక్షలకు పెరిగింది.

నేరస్థులను పోల్చుకోడానికి వీడియో రికార్డింగ్

భారతదేశంలో నేరస్థులను గుర్తించి తెలుసుకోడానికి వారి వివరాలన్నీ వీడియో రికార్డు చేయడం మొట్టమొదట మద్రాసు నగర పోలీసుశాఖవారు ప్రారంభించారు. సాధారణంగా నేరస్థులను గుర్తించడానికి వారి వ్రేలిముద్రలు ఫోటోలు జాగ్రత్త పెడతారు.

ప్రాచీన ఈజిప్టు నాగరికతావశేషం

పురాశిల్పవస్తు శాస్త్రజ్ఞులు ప్రాచీన ఈజిప్టును పాలించిన ఫారోస్ నాగరికతకు సంబంధించిన ఒక చిన్న స్ఫింక్స్ (Sphinx) స్కారాబ్ (·carab) (బీటిల్ పురుగు రూపంలో చెక్కబడిన రత్నం) త్రవ్వి తీసారు ఈ త్రవ్వకాలలో దొరికిన వస్తువులు మిక్కిలి ప్రాచీనమైన బాహ్‌రెయిన్ దిల్‌మున్ నాగరికతకు ఫారోస్ ఈజిప్టు నాగరికతకు సంబంధం ఉన్నట్లు తెలియజేస్తున్నాయి

క్రొత్త ఆహార ధాన్యం

మానవుడు కృత్రిమంగా అభివృద్ధిచేసిన ట్రిటికేల్ (Triticale) ధాన్యాన్ని బార్లీతో సంకరపరచి ఉత్తరప్రదేశ్ పంత్‌నగర్ యూనివర్సిటీలో పరిశోధకులు క్రొత్తరకం ఆహారధాన్యాన్ని అభివృద్ధిచేసారు.

అల్యూమినియం ఎద్దుబండి

ఇండియన్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్‌వారు క్రొత్తగా తయారుచేసిన అల్యూమినియం ఎద్దుబండి అతితేలికగా ఉంది త్రుప్పుపట్టకుండా దీర్ఘ కాలం మన్నుతుంది. ప్రపంచంలో ప్రప్రథమం అనిపించుకునే ఈ బండి అల్యూమినియం సిలికాన్ అలాయితో తయారైంది 80 శాతం ఉక్కు బలిష్ఠతతో దానిలో 3వ వంతు భారం కలిగి ఉంటుంది

పేకాటకు నెపోలియన్ మూర్ఖాభిమానము



ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ బోనపార్టీకి పేకాటంటే చాలా పట్టుదల, మూర్ఖాభిమానం. బెల్జియంలో వాటర్లూ యుద్ధంలో ఓడిపోయిన తరువాత అట్లాంటిక్ మహాసముద్రం సెంట్‌హెలీనా ద్వీపంలో నిర్బంధంలో ఉన్న నెపోలియను ఒంటరిగా ఒక్కడే ఆడుకునే సొలిటెయిర్ (Solitaire) ఆడుతూ ఉండేవాడు.

“మాతృదేశంకోసం మరణించేవారు కలకాలం జీవించే మహాత్ములు.”

ప్రేమతో ఇవ్వడం ఒక కళ

ప్రొ. సి. జి. వాసుదేవన్

ఇచ్చే తీరు ప్రేమకే తెలుస్తుంది. త్యాగ బుద్ధితో ఇవ్వగలిగినప్పుడే ప్రేమ పుట్టుకు వస్తుంది. ఈ దాతృత్వంవల్ల హృదయం విప్పారుతుంది. మనసు వికాశం పొందుతుంది. అనుభవం పెరుగుతుంది. ప్రేమే ఆత్మ విజయం. త్యాగమే జీవితం. తీసు



కోడం మరణం వంటిది. ఇవ్వకుండా పుచ్చుకోడం అసలు ఉండదు. ప్రకృతి విశ్వాకాశంలో మిల మిలలాడే నక్షత్రాలు మొదలుకుని భూమిమీద ప్రవహించే సెలయేళ్ళ దాకా దాతృత్వం మహిమను చాటుతున్నాయి. ప్రేమానురాగాలతో ఇవ్వడం అభ్యాసం చేసుకో. గౌరవ మర్యాదలతో ఇవ్వడం నేర్చుకో. ప్రేమ ఇచ్చి పుచ్చుకునే వ్యాపార వస్తువుకాదు. దివ్య ప్రేమలో సంకుచితమైన స్వాభిమానం ఉండదు. విరాటంకంగా ధారాళ బుద్ధితో ఇవ్వడమే ప్రేమ లక్ష్యం.

ప్రపంచంలో మహాద్భుత సన్నివేశాలన్నిటికీ ప్రేమే కారణం. ప్రేమ సృష్టిస్తుంది, సృజనాత్మకం. కామం నాశనం చేస్తుంది వినాశహేతువు. ప్రేమలో ప్రేమికుడు ఐక్యతతో ఆనందం అనుభవిస్తాడు. కామంలో వియోగ భయం అణిగి

మీరైతే...?

(ఏప్రిల్ 1989)

(సహనము, సద్గుణాలు ప్రజాస్వామ్య సిద్ధాంతం అంటే)

"ఆచరించకపోతే పోతుంది రాద్ధాంతం."

—క.శ్రీ క్రిష్ణమ్మ, వీరపట్నం.

* * *

"అందుకే మన రాజ్యాంగంలో అన్ని సవరణలు."

—కోరాడ దుర్గారావు, పెంటవాగుల వలస.

* * *

"సిద్ధాంతం ఎవ్వంత గొప్పగా ఆచరణ లేదంటాము."

—పుడిపాటి అప్పల నరసింహారావు, నరసన్నపేట.

పోలండ్‌లో అడుగుపెట్టిన పాపాన పోలేదు

క్రిస్టియానే ఎబెర్‌హార్డైన్ (1697-1727) పోలండ్ మహారాణి. తన 30 సంవత్సరాల పరిపాలనలో ఆమె పోలండ్‌లో ఒక్కసారి అడుగుపెట్టిన పాపాన పోలేదు.

"మహాత్ములకు ఈ భూమండలమంతా కుటుంబమే."

ఉంటుంది కామం సుఖాన్ని కోరుతుంది. ప్రేమ ఆనందాన్ని అనుభవిస్తుంది ఇవ్వడం మహాత్ముల లక్షణం. ఇవ్వకుండా ప్రేమానురాగాలు ఉండవు. ప్రేమ ఇచ్చుట ద్వారా ప్రపంచంలో శాంతి ప్రభవిస్తుంది. కామం ఆందోళన కలిగిస్తుంది, ఉద్రేకపరుస్తుంది. ప్రేమ శాంతిని నెలకొల్పి నరాలకు ఉపశమనం కలిగిస్తుంది



దాతృత్వ బుద్ధి లేకుండా తీసుకోవడం, గ్రహించడం పరోపభోగిని చేస్తుంది. అనురాగంతో మాట్లాడటం శ్రేయస్కరం. కారుణ్య భావంతో చేయడం ఉత్తమం. పుచ్చుకునేవారిని ప్రేమానురాగాలతో గౌరవించడం మరీ మంచిది. విశ్వైక్య భావం అనుభవించడానికి ఏర్పరచుకోగల వంతెన ప్రేమ. పుచ్చుకోవడంవల్ల అనుబంధం ఏర్పడితే ప్రేమించి ఇవ్వడంవల్ల ముక్తిని పొందుతావు. ప్రేమతో నేర్పుగా ఇవ్వడం వల్ల జీవితం విశ్వవిలాసం అవుతుంది. ఆత్మ తేజంతో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రేమించడానికి జాతి కుల మత భేదాలు ఉండవు.

సుభాషితాలు

అజ్ఞానమె శూద్రత్వము
సుజ్ఞానము బ్రహ్మమౌట శ్రుతులనువినరా
అజ్ఞాన మడచి వాల్మీకి
సుజ్ఞానపు బ్రహ్మమొందె జాడర వేమా!

[అజ్ఞానమే శూద్రుడు. శూద్రుడు వేరే లేడు. జ్ఞానమే పరబ్రహ్మమని వేదాలు ఘోషిస్తున్నాయి. అజ్ఞానాన్ని పోగొట్టుకున్న వాల్మీకి బ్రహ్మ స్వరూపాన్ని పొందాడు.]

* * *

తుమ్మచెట్టు ముండ్లు తోడనే పుట్టును
విత్తులోన మండి వెడలునట్లు
మూర్ఖునకును బుద్ధి ముందుగా బుట్టును
విశ్వదాభిరామ వినుర వేమా!

[చెట్టు మొలిచినప్పుడే తుమ్మచెట్టుకు ముళ్ళు పుడతాయి. ముండ్లు పుట్టుక విత్తుమందే ప్రారంభమవుతుంది. అదే రీతిగా మూర్ఖునికి చెడ్డబుద్ధి పుట్టుకతోనే ప్రారంభమవుతుంది.]

పరిపూర్ణతే జీవిత లక్ష్యం

ప్రతీ ప్రాణీ పరిపూర్ణతకు ప్రగతి మార్గంలో సంచరిస్తుంది. జీవిత పరిపూర్ణతే, జీవిత లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ప్రేరణా పూర్వకమైన సృజనాత్మక సంకల్ప శక్తి అవసరం

శారీరకశాస్త్రంలో దీనిని ఆరోగ్యభాగ్యం అంటాం. నీతిశాస్త్రంలో పరిపూర్ణత అంటాం ధర్మశాస్త్రంలో పవిత్రత అంటాం. ఇదే మన తత్వ శాస్త్రంలో ఆత్మావబోధ అంటాం.

"భావానికి చెందిన మౌనం అభివ్యక్తమైతే భావ అవుతుంది."

నిజాలు - నిదర్శనాలు

భారతదేశంలో 348 మిలియను పనిచేస్తూన్న టెలిఫోనులు:



ప్రస్తుతం భారతదేశంలో 348 మిలియను టెలిఫోన్‌లు పని చేస్తున్నాయి.

* * *

35 శాతం పొగాకు సరఫరా బీడీల తయారీకి తరలింపు:

భారతదేశంలో మొత్తం సరఫరా చేయబడే 400 మిలియను కి గ్రా. పొగాకులో 23 శాతం సిగరెట్లకు, 35 శాతం బీడీలు చుట్టడానికి వినియోగపడుతూంది.

* * *

రొట్టె, బిస్కట్లు వగైరా తలసరి వినియోగం:

మన దేశంలో రొట్టె, బిస్కట్లు వగైరా వంటి బేకరీ ఉత్పాదనలు సంవత్సరానికి తలసరి 0 8 కి.గ్రా.లు వినియోగం అవుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ఇవి 50 కి.గ్రా లు, 150 కి.గ్రా లు మధ్య ఉంటుంది

* * *

దక్షిణ ఇండియాలో 29 శాతం రోడ్డు ప్రమాదాలు:

భారతదేశంలో మొత్తం రోడ్డు ప్రమాదాలలో 29.37 శాతం దక్షిణాది రాష్ట్రాలలో జరుగుతున్నాయి సుమారు 75 శాతం పెద్ద పెద్ద పట్టణాల రోడ్లమీద జరుగుతున్నాయి. వీటిలో సగం రాజధాని నగరాలలో సంభవిస్తున్నాయి

* * *

3 శాతం విద్యుచ్ఛక్తికి న్యూక్లియర్ ఆధారాలు:

భారతదేశంలో ఇప్పుడు లభ్యమయ్యే విద్యుచ్ఛక్తిలో 3 శాతానికి అణుశక్తే (న్యూక్లియర్ పవర్) ఆధారం.

* * *

భారతదేశంలో పెట్రోలు చాలా ప్రియం:

న్యూఢిల్లీలో లీటరు రూ 7.43 లు ఉన్న పెట్రోలు లండన్ (ఇంగ్లండు)లో రూ. 7.04 లు. ఇస్లామాబాద్ పాకిస్తాన్‌లో

"దోషాలను భోగ్యాలుగా చేసుకోవడమే వాత్సల్యం."

రూ. 5.33 లు, కొలంబో (శ్రీలంకా)లో రూ. 6.22లు.

* * *

భారతదేశంలో పంచదార అధికంగా ఉత్పత్తి కాబడుతూంది:

ప్రస్తుతం ప్రపంచంలో భారత దేశం అత్యధికంగా పంచదారను



ఉత్పత్తి చేస్తూంది 1987-88 లో దేశంలో చక్కెర ఉత్పాదన 9 1 మిలియను టన్నులకు చేరుకుంది

* * *

చిన్నతరహా పారిశ్రామిక రంగాలలో 1,58,226 ఖాయిలా పడ్డ సంస్థలు:

జూన్ 1987 నాటికి చిన్న తరహా పారిశ్రామిక రంగాలలోను మరియు ఇతర పారిశ్రామిక రంగాలలో ఖాయిలా పడిపోయిన సంస్థలు వరుసగా 1,58,226 మరియు 1.057. తమిళనాడులో 25,146 ఖాయిలా పడ్డ చిన్న తరహా సంస్థలు, పశ్చిమ బెంగాలులో 18.129 మరియు ఉత్తరప్రదేశ్‌లో 16,287 ఉన్నాయి

* * *

ప్రచార మరియు అమ్మకాభివృద్ధి వ్యయంలో హిందూస్థాన్ సిబాగెయ్‌గే ప్రథమ స్థానం వహిస్తుంది:

1986-87 లో ప్రచార మరియు అమ్మకాభివృద్ధి ఖర్చులను బట్టి చూస్తే హిందూస్థాన్ సిబాగెయ్‌గే రూ. 19.1 కోట్ల వ్యయంతో భారతదేశంలో అన్ని కంపెనీల మీద ప్రథమస్థానాన్ని పొందుతూంది. హిందూస్థాన్ లీవర్ రూ. 18 8 కోట్లతో రెండవస్థానం ఆక్రమిస్తూంది

'12' ప్రాధాన్యత

తమిళనాడులో షోలగాని జాతి 12 అంకె అంటే మహా పవిత్రం [illegible] 12కు [illegible] ప్రాధాన్యం ఉంది [illegible] 12 మంది [illegible] వివాహ వేదికకు తీసుకువస్తారు. [illegible] 12 స్తంభాలతో [illegible] 12 [illegible] 12 [illegible]


"మనసు అణిగితే గానీ ఆధ్యాత్మికానుభవం కలుగదు."

ఇంటి మందులు

అవిశి

డా. హేమాలక్ష్మణ్

తెలుగులో అవిశనే సంస్కృతంలో 'అగస్తి' అంటారు. ఇంగ్లీషులో దీనిని 'సెస్‌బేనియా' (Sesbania) అంటారు. దీనిని మలయాళంలో మరియు తమిళంలో అవితి, హిందీలో అగస్త్యా, కన్నడంలో



అగచె అంటారు. అవిశె అనేక రోగాలకు అపూర్వమైన ఔషధంగా వాడవచ్చు

అవిశె పూతరంగునుబట్టి నాలుగు రకాలుగా ఉంటుంది. తెలుపు, పసుపు, ఎరుపు, నీలం పువ్వులు పూస్తాయి పీటిలో తెల్ల అవిశె అన్నిటికంటె ఉత్తమమైనది సాధారణంగా దీనినే విస్తారంగా ఔషధంగా వాడతారు. ఇతర రకాలు చాలా అపురూపము. అవిశె ఆకు విరేచనకారి. కాబట్టి ఇది మలబద్దతతో బాధపడే రోగులకు మిక్కిలి మంచిది. దీనిలో ప్రోటీనులు, కాల్షియం (సున్నం), భాస్వరము, ఇనుము మరియు విటమిను ఎ, బి, సి లు ఎక్కువగా లభిస్తాయి. కాబట్టి దీనిని మంచి బలవర్ధక ఔషధంగా కూడా వాడవచ్చు తాజా ఆకుల రసం తీసి త్రాగవచ్చు లేదా ఆకులు కూర చేసుకుని తినవచ్చు.

వాపులకు, కురుపులకు ఆకులు మెత్తగా నూరి పట్టువేసి కడతారు. ముక్కు వెంబడి నీరు కారుట, తలనొప్పి, జలుబులకు అవిశె ఆకుల తాజారసాన్ని ముక్కులోకి పీల్చాలి. దీనివల్ల శిరోభారం, తలనొప్పి తగ్గుతుంది. హాయిగా ఉంటుంది. అవిశె ఆకులు మెత్తగా నూరి ఆ ముద్దను ఆవునేతితో రోజుకు రెండు పూటలు చొప్పున సేవిస్తే రేజీకటి, ఇతర కంటి దోషాలు నివారింపబడతాయి. కంటి చూపు బాగా అభివృద్ధి పొందుతుంది.

6 బాల్ ఓవర్‌కి 36 పరుగులు చేసిన మొదటి బాట్స్‌మన్

స్వాన్‌సీలో (Swansea) 31 ఆగష్టు 1968 న గార్‌ఫీల్డ్ సోబర్స్ 6 బాల్ ఓవర్‌కి 36 పరుగులు చేసిన మొదటి బాట్స్‌మన్. చివరిసారి కొట్టినప్పుడు బంతి రోడ్డుమీద పడిపోయి ఒక బాలుడినుండి గ్రహించబడింది. ఇప్పుడు అది నాటింగ్‌హామ్ (ఇంగ్లండు) మ్యూజియంలో ప్రదర్శించబడుతుంది.

"మానవుడు పేదవానికి మేలుచేసినచో ఫలము పొందునేగాని సంపదగలవానికి మేలుచేయుట వలన లాభము పొందజాలడు."

అవిశె ఆకుల రసం ముక్కుద్వారా పీలిస్తే పిల్లల మూర్ఛరోగాలు తగ్గుతాయి. పెద్దవారిలో మూర్ఛరోగాలకు రెండు గుప్పిళ్ళ అవిశె ఆకు, నాలుగోవంతు చిన్న చెంచాడు మిరియాలు, గోమూత్రంతో మెత్తగా నూరి నీడను ఆరపెట్టి పొడిగా తయారుచేయాలి. ఈ పొడి ముక్కుగుండా పీలిస్తే రోగం నిమ్మళిస్తుంది

దృష్టి మందగించినప్పుడు తెల్ల అవిశె పువ్వుల రసం కండ్లలో వేసుకోవడం కంటే వేరే ఔషధం లేదు. అతి శీఘ్రంగా చూపు బాగుపడుతుంది. తెల్ల అవిశెపువ్వుల రసం రోజుకు రెండేసి పూటలు త్రాగితే అనేక శ్లేష్మరోగాలు తగ్గిపోతాయి. శ్వాసకోశం శుభ్రపడుతుంది. చంటిపిల్లలు జలుబులకు చెంచాలో నాల్గోవంతు తేనెలో అవిశె ఆకుల రసం రెండుచుక్కలు కలిపి మాడపట్టున పట్టించాలి. జలుబు వెంటనే తగ్గిపోతుంది.

అవిశె ఆకులరసం ప్రతి రోజు త్రాగుట వల్లగానీ లేక అవిశె ఆకుకూర ప్రతి రోజు తినడంవల్లగానీ శరీరంలో నికొటైన్ విషం వల్ల కలిగే దోషాలు బ్రహ్మాండంగా తగ్గిపోతాయి బియ్యపు కడుగులో ఉడకబెట్టి వడకట్టిన అవిశె ఆకు పులుసులో ఉప్పుకు బదులుగా సైంధవ లవణం చేర్చి తింటే ఏ రోగాలు రాకుండా శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

అవిశె ఆకు, అవిశె పువ్వులు చేర్చి కొబ్బరికోరు, కందిపప్పు కలిపి మంచి రుచికరమైన కూర తయారుచేసుకోవచ్చు. ఎంతో ఆరోగ్యకరం: అవిశె పువ్వులు పెసరపప్పులో ఉడకబెట్టి తింటే చలవచేస్తుంది. గుండెదడ తగ్గుతుంది.

ఈ మందు పుచ్చుకునేటప్పుడు ఎక్కువగా వేపుళ్ళు, కారం తినకుండా ఉండాలి. వేరే అనుసరించవలసిన ఇతర పథ్యాలు లేవు.

అరటిపండు ఎంతో ఉపకారం చేస్తుంది



మనం నోట్లో వేసుకున్న ఏదో మాత్ర గొంతులో అడ్డుపడితే బాధే కాదు అపాయం కూడా. అన్నవాహికలో అడ్డుపడ్డ మాత్ర అక్కడ వాపు కలిగించడంవల్ల గుండె నొప్పితో వాంతి వస్తుంది.

సాధారణంగా పడుకుని మాత్ర వేసుకుంటే అనేక సమస్యలు బయలుదేరతాయి. వీటిని సులభంగా పరిష్కారం చేసుకోవచ్చు. మాత్ర మింగి అవస్థపడుతూంటే ఒక అరటి పండు బాగా నమిలి మింగండి. అన్నవాహికలో అడ్డుపడ్డ వాటిని అన్నిటిని గ్రహించి కడుపులోకి సునాయాసంగా తోసేస్తుంది. — 'హెల్త్' సౌజన్యంతో

"విశ్వాసం పెరుగుతూన్న కొద్దీ పరబ్రహ్మానికి చేరువ అవుతూంటావు."

సేఫ్టీ మాచెస్ 1844లో కనిపెట్టబడ్డాయి

ఒక్క యుఎస్ఎ లో సంవత్సరానికి 500 బిలియను పైబడి అగ్గిపుల్లలు తయారు చేస్తారు. అగ్గిపుల్లలు కనిపెట్టక పూర్వం ఫ్లింట్ (గట్టిరకం లోహం) మరియు ఉక్కు ముక్కతో నిప్పు వెలిగించుకునేవారు. ఒక చిన్న ఫ్లింట్ ముక్కను ఒక ఉక్కు బద్దమీద కొట్టడంవల్ల నిప్పులు బయలుదేరతాయి. ఈ నిప్పు నెరుసులతో ఎండిన చితుకులను మంట పెట్టేవారు ప్రాచీన కాలంలో నిప్పు తయారు చేసుకోడానికి చాలా దీర్ఘ కాలం పట్టేది.

1827 లో ఔషధాలను తయారుచేసే ఆంగ్లేయుడు జాన్‌వాకర్ మొట్టమొదట అగ్గిపుల్లలను తయారుచేసి అమ్మాడు. అవి భరింపరాని దుర్వాసన వేసేవి. అంతే కాకుండా ఉపయోగించే వారి శరీరంమీద నిప్పు నెరుసులు పడుతుండేవి. 1830 లో డా ఛార్లెస్ సౌరియా అనే ఫ్రెంచిదేశస్థుడు వీటిని కొంచెం అభివృద్ధి చేసి గరుకు ప్రదేశం మీద గీస్తేనే వెలిగే అగ్గిపుల్లలను తయారుచేసాడు. ఈ అగ్గిపుల్లలు బాగా అమ్ముడయేవి. అయితే అగ్గిపుల్లల చివరలు విషపూరితమైన భాస్వరం ఉపయోగించడం వల్ల అది శరీరానికి తగలడంవల్ల తయారు చేసే పనివాళ్ళకి ప్రాణాపాయం గాని అంగవైకల్యంగాని సంభవించేది.

అపాయం లేని అగ్గిపుల్లలు (సేఫ్టీ మాచెస్) 1844 లో గుస్తావ్ పాశ్చ (Gustav pasch) అనే స్వీడెన్ దేశానికి చెందిన రసాయనిక శాస్త్రజ్ఞుడు కనుగొన్నాడు. ఈ అగ్గిపుల్లలు ప్రత్యేకం అగ్గిపెట్టెల ప్రక్క అంటించిన రసాయనిక పదార్థం పూసిన కాగితం మీద మాత్రమే గీస్తే వెలుగుతాయి. నేడు లభ్యమయ్యే నిరపాయకరమైన సేఫ్టీ మాచెస్, విషకరము కానివి. ఎక్కడ గీస్తే అక్కడ వెలిగే అగ్గిపుల్లలు రెండురకాలు మాత్రమే తయారవుతున్నాయి. ఇటువంటి రకాలనే షాపులలో అన్నిచోట్ల విక్రయిస్తారు.

జపానీయులకు విశ్రాంతి లేదు!



జపానులో 'ఉద్యమం' అనే మాటకు ఎన్నో పర్యాయ పదాలు ఏర్పడ్డాయి. కానీ 'విశ్రాంతి' అనే పదానికి నిన్న మొన్నటి వరకు ఏ పదాలు లేవు. అందువల్లే గత మూడు దశాబ్దాలలో జపాను "ఆర్థిక స్తోమత" అత్యధికంగా గల దేశంగా ఆవిర్భవించింది.

"అనుభవానికి రూపకల్పన చేసేవాడే కవి."

బహుమతి పొందిన వ్యాసం

కుల విచక్షణ

సీ మోహనరావు, శ్రీకాళహస్తి.

కుల విచక్షణ నేడు సమాజాన్ని పీడిస్తున్న పెద్ద సమస్య. వేదాలలోగానీ, రామాయణంలోగానీ ఆనాటి సాంఘిక పరిస్థితులను పరిశీలిస్తే ఈ కుల విచక్షణ పాటింపు లేదనే తెలుస్తూంది


అంత్యకులంలో పుట్టినా అరుంధతి మునీశ్వరుని భార్య కావడం ప్రస్తుత వివాహ వ్యవస్థలో ఆమెను ఒక ఉదాహరణగా చూపడం చూస్తున్నాం తక్కువ కులానికి చెందిన వాల్మీకి వ్రాసిన రామాయణానికి ఎంత ప్రశంస గావిస్తూన్నామో తెలుసు. శబరి తన ఎంగిలిని శ్రీరామునికి ఇవ్వడం కూడా తెలుసు

కానీ మహాభారతంలో మాత్రం ఈ కుల విచక్షణ ప్రస్ఫుటమవుతూంది. ఏకలవ్యుడు తక్కువ కులం వాడని ద్రోణాచార్యులు విలువిద్యను నేర్పకపోవడం, అర్జునుణ్ణి ప్రతి యుద్ధానికి ఆహ్వానించిన కర్ణుని కులగోత్రాలు తెలుపమని కోరడం, అతడు సూతపుత్రుడని తెలిసి భీముడు అవహేళన చేయడం మనకు తెలుసు.

కాబట్టి ఈ కుల విచక్షణ క్రమక్రమంగా రూపుదిద్దుకున్నదని తెలుస్తూంది. సమాజంలో వ్యక్తులు, పనులను బట్టి వర్ణవ్యవస్థ ఏర్పడింది. పరిపాలనకు క్షత్రియులు, శుభాశుభాలకు బ్రాహ్మణులు, వర్తక వ్యాపారాలకు వైశ్యులు, వీరందరికి సేవలు చేయడానికి శూద్రులు ఏర్పరచబడ్డారు. క్రమంగా వీరిలో తెగలు ఏర్పడ్డాయి. ఆర్థిక అంగబలం కలవారు ఉన్నతులుగాను, అవి లేనివారు అంత్యజులుగాను పరిగణింపబడడం జరుగుతూంది.

ప్రస్తుతం ఈ కుల విచక్షణే రాజకీయంగా మారింది. ప్రజలు సమత్వం పొందే ఉద్దేశ్యంతో రాజకీయ పక్షాలు కొన్ని కులాలను షెడ్యూల్డు కులాలుగాను, తెగలుగాను, వెనుకబడిన తెగలుగానూ గుర్తించి వారికి విద్యా

సోవియెట్ యూనియన్‌లో కోళ్ళసంఖ్య మిక్కిలి అధికం



ప్రస్తుతం ప్రపంచంలో నాలుగు బిలియను (4,000 మిలియను) కోళ్ళు సంవత్సరానికి 400 బిలియను (4,00,000 మిలియను) గ్రుడ్లను ప్రజలకు అందిస్తున్నాయి. ఇతర ప్రదేశాలలో కంటే సోవియెట్ యూనియన్‌లో కోళ్ళు చాలా అధికం-100 మిలియను ఉన్నాయి.

వృత్తివసతుల్లో ప్రోత్సాహం కలిగిస్తుంది. మనం చెప్పుకునే లౌకిక రాజ్యంలోకి మనం ఎప్పుడు ప్రవేశిస్తామో తెలియడంలేదు. రిజర్వేషన్లు ఏ ఉద్దేశంతో ఏర్పరచబడ్డాయో అనివార్యంగా సాధించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రారంభించాలి. అప్పుడే వర్ణభేదము లిల్లికత్తె ఎల్లలోకమ్ములొక్క ఇత్తె' అని గురజాడ వారి వసుధైక కుటుంబం ఏర్పడగలదు.

* * *

కర్రి కృష్ణమ్మ, వీరఘట్టం.

కుల వివక్షతో స్వపర భేదాన్ని సృష్టించుకోవడం సంకుచిత స్వభావం దాన్ని విస్మరించి కులమంటే మానవకులం ఒక్కటే అనే భావాన్ని స్థిరపరచుకోవడం ఉదాత్త స్వభావం. ఇదే ఆదర్శభావం.

శ్రీరామచంద్రుని అనుగ్రహాన్ని పొందిన వానర జాతి, శబరి, గుహుడు, అహల్య, శరభంగుడు, జటాయువు కులములు ఒకటి కావు. కుల వివక్షణ పాటించితే విభీషణుడు లంకకు రాజై ఉండేవాడు కాదు.

కుల వివక్షణ చేసి ద్రోణుడు ఏకలవ్యుని పట్ల, పరశురాముడు కర్ణుని పట్ల చూపిన వివక్షణ భావము విధ్వంసక హేతువయింది. దుర్యోధనుని స్వభావం ఏలాంటిదైనా కర్ణుని అర్ధరాజ్యాభిషిక్తుని చేయడంలో ఏ కులం పాటించాడు?

కులతత్వం వెర్రితలలు వేసిన తరుణంలో మహాత్మాగాంధీ హరిజనోద్ధరణకు పూనుకున్నాడు. జాతి సమైక్యతకు పునాది వేశాడు. డా. అంబేద్కర్ జీవితచరిత్రను ఎరిగినవారు కులవివక్షణను హర్షించారు.

'మంచి' యన్నది మాలయైతే' మాల నే నౌతాను' అన్నట్టు గురజాడవారి వాక్యంకుల వివక్షణకు గొడ్డలిపెట్టు. కులాన్ని ఎంచితే మతప్రవక్తలను ఆరాధిస్తామా? మహాకవుల కలాల నుండి అవర్ణ కులాలలోని అద్వితీయ అద్భుత పాత్రలు బయటకు వస్తాయా? కులవివక్షణారహితము లోక కల్యాణదాయకము. ఇదే శ్రేయోరాజ్యము.

* * *

కుమారి సి. జ్యోతి, కమ్మపల్లి.

“ 'బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర' అనే నాలుగు కులాలు నాచే సృష్టింప

రంధ్రాన్వేషణ

BLACK HOLE

బ్రిటన్ మరియు కామన్వెల్త్ నేషన్స్‌కు చెందిన వైజ్ఞానిక [illegible] ముఖ్యంగా కేంబ్రిడ్జి యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ స్టీఫెన్ హాకింగ్ [illegible] [illegible] 1974 [illegible]

“బాహ్యాంగా పురుషుని ఆకర్షించునది శారీరక సౌందర్యం.”

బద్ధాయి" అని శ్రీకృష్ణుడు గీతలో వివరించాడు. జీవిస్తున్న భారత కాలం నుంచీ నాలుగు వర్ణాలకు ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తూంది. ఈ నాలుగు కులాలవారు తమ తమ వర్ణాశ్రమ ధర్మాలను అనుసరించి వృత్తులను ఆశ్రయించి జీవిస్తూండడంబట్టి కాలవ్యవస్థ ఏర్పడి ఉండవచ్చు. వీరిలో అందరూ సమర్థులే అయినప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలవల్ల అగ్రవర్ణాలవారు, నిమ్న తరగతులవారు అని కొంతవరకు ఈ కులవిచక్షణ ఏర్పడుతుందని చెప్పక తప్పదు. సంఘంలో తాను అధికుడనని భావించినప్పుడు, ఆర్థికంగా తాను గొప్పవాడనని విర్రవీగినప్పుడు, రాజకీయంగా తన పలుకుబడి పెరిగిపోవాలని తలచినప్పుడు తన కులం, జాతి గొప్పదనీ, ఈర్ష్యాద్వేషాలు పెరిగి అహంకారపూరితులై దేశ సమగ్రతకు సమైక్యతకు ముప్పు కలిగిస్తారు. అట్టివారియందు కులవ్యవస్థ వెర్రితలలెత్తగలదు. ప్రాచీన కాలంలో రాజులు వర్ణాశ్రమ ధర్మాలను కాపాడుతూ వారి వృత్తులకు రక్ష కల్పిస్తుండేవారు. కుల విచక్షణకు తావిచ్చేవారు కాదు.

ఒక బ్రాహ్మణ స్త్రీయందు బ్రాహ్మణుడు ఒకడు, శూద్రుడు ఒకడు ఇద్దరు కొడుకులను కన్నారు. బ్రాహ్మణునికి ఊరి పౌరోహిత్యం, శూద్రుడికి రెండు ఎకరాల మాగాణి ఉంది. వాళ్ళిద్దరూ తమ పౌరోహిత్యం, వ్యవసాయం అమె కిచ్చి చనిపోయారు. కొడుకులు పెద్దవాళ్ళయారు, బ్రాహ్మణునికి పుట్టినవాడికి పొలం దున్నుదామని, శూద్రునికి పుట్టినవాడికి పౌరోహిత్యం చేద్దామని ఉంది. ఈ శూద్రుడు తన పొలాన్ని వదలనంటాడు. ఈ కారణంగా బ్రాహ్మణుడు ఈ తగాదాను సుధర్ముడను రాజు దగ్గరకు తీసుకుపోయారు. రాజు ఇది ధర్మానికి అతీతమైన విషయం అని తెలిసి తీర్పు ఇవ్వక అరణ్యానికి వెళ్ళిపోయాడు. అతని తరువాత అతని తమ్ముడు ధర్ముడు రాజ్యానికి

(మిగతా 60 వ పేజీలో)

జీవితాంతం మరణం కోసమే సిద్ధం చేసుకుంటున్నాను


SOCRATES

[illegible]

"మనోనిగ్రహం సాధించలేని మనిషి సత్యాన్ని సాధించలేడు."

పవిత్రమైన సాలగ్రామములు

సాలగ్రామము విష్ణు ప్రతీకమైన ఒక శిలా విశేషము. సర్వకాల సర్వావస్థలయందు విష్ణువు సాక్షాత్తు సాన్నిధ్యం కలిగి ఉండేది సాలగ్రామంలో మాత్రమే. అందుచేతే గృహదేవతార్చనలలో గానీ, దేవాలయాలలోగానీ సాలగ్రామము (మూర్తి) లేకుండా పూజలు కొనసాగవు. ద్వైతులు, విశిష్టా



ద్వైతులు, అద్వైతులు తమ తమ దేవతార్చనలలో సాలగ్రామాలను పూజకు ఉపయోగిస్తారు.

భారతదేశంలో సాలగ్రామ పూజ బహు పురాతనమైనది. క్రీస్తు కంటే ప్రాచీనుడైన ఆపస్తంబుడు సాలగ్రామ పూజను పేర్కొన్నాడు. శ్రీమతాచార్యులు తమ తమ భాష్యాలలో సాలగ్రామాలు విష్ణుస్వరూపాలని వివరించారు. దేవాలయాలలో పంచాయతన మూర్తులకు శిలాప్రతిమలు ఉంచే గృహస్థులకు మణి, స్వర్ణ నిర్మితమైన మూర్తులు, సాలగ్రామాలు ఉంటాయి. సాధారణంగా ప్రతిమలకు నిత్య పూజా సమయంలో ఆవాహనాది షోడశోపచారాలు చేయాలి. సాలగ్రామాలలో దేవత నిత్యం సన్నిహితమై ఉండడంవల్ల వాటికి పూజా సమయంలో ఆవాహనాది ఉపచారాలు అవసరం లేదు.

హిందువు లందరికీ తులసి, శంఖం, సాలగ్రామం పూజనీయమైనవి. తులసి హిందువుల ఇహపర సాధనానికి భూలోకంలో అవతరించిన వనదేవత. ఈ తులసి అపూర్వమైన మూలికకూడా. శంఖం అత్యంత పవిత్రమైనది. శంఖారావం వ్యాపించినంత దూరం సూక్ష్మక్రిములు నశిస్తాయి అంటారు. నీరు శంఖంలో పోస్తే తీర్థం అవుతుంది. వట్టివేళ్ళు, ఏలకులు, లవంగాలు, పచ్చ కర్పూరం మొదలైన సుగంధద్రవ్యాలు చేర్చిన నీటిని శంఖంలో పోసుకుంటూ సాలగ్రామాలకు పురుష సూక్తం పఠిస్తూ అభిషేకం చేసిన తీర్థం సర్వశక్తివంతం. ఇటువంటి తీర్థాన్ని భక్తితో సేవిస్తే ప్రాయశ్చిత్తం, పాపక్షయం కలుగుతుంది. తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. మొదటిది కాయసిద్ధి కొరకు, రెండవది ధర్మసాధనకు, మూడవది మోక్షం పొందడానికి. అసలీ తీర్థంవల్ల అకాల మృత్యుహరణం, సర్వవ్యాధి నివారణం, సమస్త పాపక్షయం కలుగుతాయి.

సాలగ్రామాలు ఉన్న ఇల్లు గొప్ప పుణ్య క్షేత్రంతో సమానం. సాలగ్రామ దర్శనం వల్ల, స్పర్శవల్ల, అర్చనవల్ల అంతులేని పుణ్యం లభిస్తుంది. సాలగ్రామాలు శిలాజములు. శాస్త్రజ్ఞులు ఈ శిలలను ఒక విధమైన ప్రాణి నిర్మిస్తుందని అంటారు 'అలి' అనే ఒక విధమైన మత్స్యం శీతాకాలంలో తన

"భగవంతునితో విభక్తముకానిదే భక్తి." — బాబా

శరీరం నుంచి వెలువడే ఒక విధమైన రసాయనిక పదార్థంతో శిలామయమైన కవచాన్ని నిర్మించుకుని దానిలో నివసిస్తుందని అది మరణించినపుడు లేక వదలి వెళ్ళినప్పుడు అవి సాలగ్రామాలుగా మనకు లభిస్తాయని అంటారు.

సాలగ్రామాలమీద వివిధ దేవతాచిహ్నాలు ఉంటాయి. ముఖ్యంగా చక్రం, పద్మం ప్రధాన చిహ్నాలు విష్ణుభక్తులైన మాధ్వులకు, వైష్ణవులకు ఇవి పూజకు ఎంతో విలువైనవి. వైష్ణవపురాణాలు, ఇతర వైష్ణవ గ్రంథాలు వీటిని గురించి సవిస్తరంగా చెబుతున్నాయి. ఇవి విస్తారంగా నేపాల్ దేశంలో ఖాట్మాండుకు సుమారు 197 మైళ్ళ దూరంలో ముక్తినాధ్, గండకి నదీ తీరంపై ఉన్న మహాక్షేత్రంలో లభిస్తాయి. ఇవి సాధారణంగా స్థలజాలు, జలజాలు అని రెండు రకాలు. గండకి నదీ తీరాన్ని అనుకుని ఉన్న సాలగ్రామ గిరిపైన స్థలజాలు, గండకి నదీగర్భంలో జలజాలు లభిస్తాయి. సాలగ్రామాలలో బంగారం ఉంటుంది. అందుకే వాటిని హిరణ్యగర్భ అని కూడా అంటారు. సాలగ్రామాలు 'అమోనైట్ శిలాజము'లు (Ammonite Fossils). ఇండియాలో ఈ సాలగ్రామాలు సముద్రంలో నివసించే టెథైస్ (Tethys) అనే ప్రాణివల్ల ఏర్పడతాయి. ఇటువంటి శిలాజాలు అనేకరకాలు ఉన్నాయి. 250 మిలియను సంవత్సరాలలో ఇండియా ఉత్తర దిక్కుగా 9,000 కి.మీ. జరిగిపోయింది. హిమాలయాలు ఏర్పడ్డాయి. వీటి నుండి అనేక నదులు ప్రవహించాయి. ఇండో మైదానంలోకి ప్రవహించిన అటువంటి నదులలో ఒకటి గండకి. సాలగ్రామములు మన శాస్త్రం అనుసరించి కొన్ని సౌమ్యమైనవి కొన్ని ఉగ్రమైనవి. శాస్త్ర సమ్మతంగా చక్రశుద్ధి వక్త్రశుద్ధి, శిలాశుద్ధి, వర్ణశుద్ధి గల వాటినే పూజించాలి. రకరకాల రంగులు గలిగిన కారునలుపు,

(మిగతా 64 వ పేజీలో)

శీతలం సృష్టించిన సహారా



ఉత్తర ఆఫ్రికా సహారా ఎడారిలో గత 40,000 సంవత్సరాలలో ఏర్పడుతూన్న వాతావరణం మార్పులవల్ల, ఈ పెద్ద ఎడారి ఎల్లలు అనేకసార్లు మారిపోయాయి. [illegible] 20 సంవత్సరాల [illegible]

"కర్మఫలములు అంటకుండా పనులు చెయ్యగలగడమే కుశలత్వము."

పోటీలు

జూన్ 1989

'విస్డమ్' పోటీలలో ఎవరైనా పాల్గొన వచ్చు. ఏ ఎంట్రీకాఎంట్రీ విడిగా పావురావు సైజుకు తగ్గని కాగితం మీద వ్రాయాలి. ప్రతీ ఎంట్రీమీద అడ్రసు ఉండాలి. ఒకే కాగితంమీద ఒకటి కంటే ఎక్కువ ఎంట్రీలు వ్రాస్తే పరిశీలించబడవు. సరియైన లేదా మేలైన ఎంట్రీలు చాలా ఉంటే లాటరీ పద్ధతిలో ఎన్నికైన ముగ్గురు విజేతలకు రూ. 15 లు, రూ.10 లు, రూ. 5 లు ఖరీదుచేసే పుస్తకాలు బహుమతులుగా పంపబడును. విజేతల ఎన్నికలో సంపాదకునిదే తుది నిర్ణయం. ఎంట్రీలకు 'పోటీ కూపన్' (ఒక ఎంట్రీకి చాలు) అంటించి పంపాలి. ఒక కూపన్‌తో ఒకే సారి ఎన్ని ఎంట్రీలయినా పంపవచ్చును. ఎంట్రీలు అందవలసిన ఆఖరు తేదీ· జూన్ 20, 1989. పంపవలసిన చిరునామా పోటీల నిర్వాహకుడు, తెలుగు 'విస్డమ్' 9, దేశికా రోడ్డు, మైలాపూరు, మద్రాసు-600 004.

— సంపాదకుడు

వ్యాసం

"గృహసమస్య" అనే అంశం మీద 200 మాటలకు మించకుండా వ్యాసం వ్రాసి పంపండి.

క్విజ్

1. పాలక లైని పరీక్షించడానికి ఉపయోగించే సాధనం ఏది?

2 గడియారంలో చలనాన్ని క్రమబద్ధం చేసే దండం (ఒక కొన భారవంతం చేయబడిన రాడ్) పేరు ఏమిటి?

3 యుఎస్‌ఎస్‌ఆర్ అనే అక్షరాలు దేనికి సంకేతము?

4. థార్ ఎడారి ఎక్కడ ఉంది?

5. ది సటానిక్ వెర్సెస్ (The Satanic Verses) అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?

లక్ష్యంలేని మానవుడు చుక్కానిలేని పడవ

ఒక ముఖ్య ధ్యేయం, లక్ష్యం లేని మానవుడు చుక్కానిలేని పడవవంటివాడు. [illegible]

"విశ్వప్రేమ సార్వకాలికం, సార్వదేశికం."


6 రేడియమ్ ఏ వ్యాధికి ఉత్తమ చికిత్స?

7 టిఎమ్ఓ (TMO) అంటే ఏమిటి?

8 బెంగాల్ దుర్గాపూజా ఉత్సవాన్ని ఉత్తర భారతదేశంలో ఏమంటారు?

పజిల్

ఆధారాలు-అడ్డం. 1 ఒక పత్రిక సంపాదకునికి సహాయపడేవారు ఎవరు మరి?, 5. చెల్లాచెదరైన తికమకలు, 7 దాహ, 8 భూమి, 9. కోతి, 10 ద్రాక్ష, నిమ్మ మొదలైన వాటితో చక్కెర పాకంతో తయారు



చేసిన తీయని పానీయము, 11. నీరు పారుటకు త్రవ్విన మార్గము, 13. తారుమారైన కాలు చేతులు, 16. చారిత్రక ప్రశస్తి వహించిన ఒక రాజవంశము పేరు చెదరిపోయినది, 17. యుద్ధము.

నిలువు: 1 ఈ దోషము వల్ల వారు వీరవుతారు, వీరు వారవుతారు, 2 సమాచారము, 3. దాహము, 4. స ం గీ తా మృతము, 5. సాధకములు అను తెలుగు మాటకు హిందీపదము, 6. 'వలుకాడులు' అను మాట చెల్లాచెదరు అయింది. 9. ఒకరకం సువాసన పుష్పం క్రింది నుంచి పైకి, 12. ముఖము, 14. లోకులు, 15 తురుష్కుడు.

(56 వ పేజీ తరువాయి)

వస్తాడు. ధర్ముడు శూద్రుడు పౌరోహిత్యం చేయడం ఏమిటి? బ్రాహ్మణుడు పొలం దున్నడం ఏమిటి? వీరి వృత్తాంతం అధర్మంగా ఉంది. వీళ్ళ ఆస్తికి పంపకం చేద్దామంటే వీళ్ళు ఎవరికి పుట్టారో నిర్ణయం ఏమిటి? సాక్షుల ద్వారా చేద్దామంటే వాళ్ళను నమ్మేదెలా? నేను రాజుగా ఉండడానికి తగను అని ధర్ముడు కూడా అడవులకు వెళ్ళిపోయాడు. తరువాత పారి సింహాసనాన్ని అధిష్టిస్తాడు పారి రెండు విధాలుగా తీర్పు చెప్పాడు. బ్రాహ్మణుడు పొలంచేస్తే వచ్చే ధాన్యం శూద్రుడికి ఇచ్చివేయడం శూద్రుడు పౌరోహిత్యం చేస్తే వచ్చే బియ్యం కాసులు బ్రాహ్మణునికి ఇచ్చివేయడం. ఇది ఒక మోస్తరు తీర్పు. ఇక రెండవ తీర్పు. ఇతడు సగంపాలు వ్యవసాయం చేయడం సగం పౌరోహిత్యం చేయడం అతడు సగం పౌరోహిత్యం చేయడం సగం వ్యవసాయం చేయడం తేలికవని అన్నాడు. సభికులు సంతోషంతో రెండవ తీర్పుకు అంగీకరించారు. కాబట్టి రాజులు ఆనాడు వర్ణాశ్రమ ధర్మాలను కాపాడవలసి వచ్చినప్పుడు ఎంతగా శ్రమపడవలసి వచ్చిందో ఈ కథ వల్ల తెలుస్తుంది.

"'దుర్లభం మానుషో దేహం'—మానవ దేహం దుర్లభమైనది."

తెలివికి పరీక్ష

1. ఈ క్రిందివాటిలో ఇముడని పదం ఏది?

పువ్వులు, కొబ్బరికాయ, అరటిపళ్ళు, చింతపండు, కర్పూరం

2. నీ కుడిచేయి దక్షిణ దిక్కును సూచిస్తుంటే నీవు ఏ దిక్కుకు ఎదురుగా ఉంటావు?

3. గట్టిగా విసరుటవల్ల కంటికి కనిపించకుండా స్పర్శవల్ల చేతికి తెలిసేది ఏది?

4. క్రింది వరుస సంఖ్యలలో తరువాతి రెండు సంఖ్యలు ఏవి?

2, 4, 8, 16 — —

5. కిలోమీటరు దూరం మైలుకంటే తక్కువా, ఎక్కువా లేక మైలుతో సమానమా?

6. ఈ వరుసలో తరువాతి రెండు సంఖ్యలను వ్రాయుము.

2, 3, 5, 8, 12, 17 — —

7. ఈ క్రింది వాక్యములలో సంఖ్యావాచకమునకు, పరిమాణ వాచకమునకు తెమగున పరమగు ప్రత్యేక శబ్దమును ప్రయోగించి వాక్యములను తిరిగి వ్రాయుము.

(ఎ) కృష్ణుడు భార్యలకు ఒక్కొక్కరికి నాలుగు నాలుగు చీరలు విభజించి ఇచ్చేను.

(బి) భక్తుడు వేంకటేశ్వర స్వామికి బుట్టెడు బుట్టెడు పువ్వులు అర్పించాడు.

(సి) ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఒక్కొక్కరికి పదిపది మార్కులు కలిపాడు.

(డి) పుస్తకంలో ఒక్కొక్క ఫారంకు పదహారు పదహారు పేజీలు ఉంటాయి.

వినోదమ్ పోటీల కూపను

జూన్ 1989

8 ఈ క్రింది పదముల ముఖ్య అర్థమును ముఖ్య అర్థానికి పరిహాసార్థంలో గాని నిందార్థంలోగానీ జరిగిన అర్థపరిణామమును సూచింపుము

(ఎ) ఛాందసుడు, (బి) కైంకర్యము, (సి) సన్యాసి, (డి) దేవదాసి.

సాహసోపేతమైన యౌవనానికి స్ఫూర్తికే యూనివర్సిటీలు



సహనం, వివేకం, సాహసోపేతమైన [illegible] మానవీయతకే [illegible] యూనివర్సిటీలు [illegible] ప్రగతిమార్గంలో పయనిస్తుంది.

—జవహర్‌లాల్ నెహ్రూ

"కొద్దిలో ఎన్నడూ సంతృప్తి లేదు, పెద్దలోనే సంతృప్తి."

పసతవు
పోటీల కూపను
జూన్ 1989

మాటల మహిమ

ఈ క్రింది మాటలకు సరియైన అర్థాన్ని/అర్థాలను సూచించండి.

1. వడ వేడిమి (ఎ), వేడిగాలి (బి), శాపము (సి), దాహము (డి)
2. వాటము: ఆవరణము (ఎ), చిన్న తోట (బి), బాట (సి), భాగము (డి).
3. విడుత: తడవ (ఎ), పర్యాయము (బి), విడుపు (సి), త్యాగము (డి)
4. పెణక: ఇంటి కప్పు పైభాగము (ఎ), ఆకు వెనుకభాగము (బి), అధికారము (సి), పెత్తనము (డి).
5. పలుగు మోసగాడు (ఎ), ధూర్తుడు (బి), పలవరించు (సి), పలుకు (డి).
6. లావు. శక్తి (ఎ), బలము (బి), సామర్థ్యము (సి), ధైర్యము (డి).
7. బలపు: బలము (ఎ), దార్ఢ్యము (బి), పుష్టి (సి), బడాయి (డి).
8. మురాయించు: అతిశయించు (ఎ), దిగదుడుపు (బి), ఖండించు (సి), విడుచు (డి)

మీరైతే...?

'హక్కులతో పాటు బాధ్యతలు తప్పవు' అంటే మీరు ఏమంటారు? క్లుప్తంగా చమత్కారంగా ఉండే జవాబు వ్రాయండి.

సంతులనాత్మక జీవితం అనుభవించాలంటే?

ఇది ఒక సంతులనయోగం. ఇది ఆరోగ్యత, ఇల్లు, కుటుంబము, ధర్మము, ఉద్యోగము, విశ్రాంతి అనే వివిధ తత్త్వాలమీద ఆధారపడి ఉంటుంది.

ఈ తత్త్వాలన్నీ మానవుని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక భావాలకు సంబంధించి ఉంటాయి.

జీవితాన్ని అత్యుత్తమ రీతిగా ఉంచవలసి వస్తే తీర్చి దిద్దుకోవాలంటే శక్తిసామర్థ్యాలను పైమాట తరాలకు వినియోగించుకోవాలి. ఉద్యోగ విషయం కోసం మిగిలిన వాటిని వదులుకోరాదు.

చాలామంది జీవిత లక్ష్యాన్ని సాధించటనే విధ్యమంలో కేంద్రీకృతమై ఉంటారు. ఆ లక్ష్యం సిద్ధించిన తరువాత ఎప్పుడో వది వేటిని పట్టించుకోరు. ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు తమ శక్తి సామర్థ్యం, సౌభాగ్యం, కోల్పోయి మొదలైన వాటి విలువను గ్రహిస్తారు.

— 'డి లైఫ్ టైం' సౌజన్యంతో

"మన అలవాట్లే మన సత్ప్రవర్తనకు ప్రతిబింబాలు." —సిడ్నీ స్మిత్

పోటీలు - ఫలితాలు

(ఏప్రిల్ 1989)

వ్యాసం - విజేతలు - మొదటి బహుమతి పంతుల దక్షిణామూర్తి ప్రసాద్, విజయనగరం; రెండవ బహుమతి సి. మోహన్‌రావు, శ్రీ కాళహస్తి, (చిత్తూరు జిల్లా); మూడవ బహుమతి పి. సి. ఎస్. పట్నాయక్, శ్రీకాకుళం.

క్విజ్ - జవాబులు 1 (డి) పోర్చుగల్, 2. (ఎ) మోతీలాల్ వోరా, 3. (సి) శివరు, 4 (సి) ఆరు సంవత్సరాలు, 5. (ఎ) మధురై, 6. (బి) నేషనల్ హెరాల్డ్, 7 (బి) పెనిసిలిన్, 8. (బి) క్రికెట్

విజేతలు - మొదటి బహుమతి ఎ. సుభాషిణి, వరగలి (నెల్లూరు జిల్లా); రెండవ బహుమతి జి. ప్రవీణ్‌కుమార్, కరీంనగర్; మూడవ బహుమతి వడ్డి సంపతరావు, అనాతవరం, (తూ. గో. జిల్లా.)

పజిల్ - జవాబులు - అడ్డం 1. వివేకము, 3. పునర్వసు, 5. కాలుష్యము, 6. స్వాతి, 7. జియ్యరు, 8. గగనములో, 10. మదము మూడు, 11. తదియ, 12 ముదరా, 13. బంగెద్దు, 14. లుతావువిరి.

నిలువు 1. విరజాజి, 2. ముగ్గులు, 3 పుష్యమురాగ, 4. సుమతి, 5 కారుణ్యము, 6. స్వార్థము. 8 గడుసురాలు, 9. లోపాయకారి, 10 మురగాబం, 11. తరువు, 12 ముద్దు

విజేతలు - మొదటి బహుమతి పి. శ్రీనివాస కుమార్, మద్రాసు; రెండవ బహుమతి. టి. శ్రీనివాస సుబ్బారావు, తిరుపతి; మూడవ బహుమతి దూళిపాళ కామేశ్వరరావు, విజయవాడ.

తెలివికి పరీక్ష - జవాబులు. 1. దశోపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు 2. పోట్స్, 3. మాధ్యూ ఆర్నాల్డ్ అనే

మెదడుకి శరీరావయవాలకు CT స్కానర్లు



మానవ శరీరంలో వివిధ అంగాలు మరియు మెదడుమీద ఎక్స్‌రేలు తెచ్చే వివరాలను పూర్తిగా క్రోడీకరించే క్రొత్త విధానమే కంప్యూటర్ సహాయంతో టోమోగ్రఫీ CT. దీనిని 1960లో బ్రిటన్‌లో THORN EMI అభివృద్ధి చేసారు. 1972 లో ఈ సాధనాలు వ్యాపారరీత్యా అమ్మకానికి వచ్చాయి. ఆనాటి నుంచి EMI ప్రపంచంలో అంతటా వెయ్యికి పైగా స్కానర్లను ఏర్పరచారు.

'సూర్యునిచే ప్రకాశితము కాని వస్తువు దీపముచే గోచరింపబడుచున్నట్లు యుక్తియుక్తమైన దానిని అవివేకి యగు బాలుడు చెప్పినా గ్రహించాలి'

ఆంగ్లేయకవి షొరాబ్ అండ్ రుస్తుమ్ అనే పద్యాన్ని వ్రాసాడు, 4. డా అనిబిసెంట్, 5 7,7, 8. సూర్యుడు-చంద్రుడు (మిగిలినవి రాశులు), 7 (ఎ) అనుజీవి, (బి) అను పానము, (సి) అనుజుడు, (డి) అనుకాలము, 8. (సి) పోతన భాగవతంలో (దశమ స్కంధం ప్రారంభంలో).

విజేతలు - మూడవ బహుమతి సి. వరసింహం, పెనుకొండ, (అనంతపురం జిల్లా)

మాటల మహిమ - జవాబులు 1. తీపి (ఎ), సంతోషము (బి), అందము (సి), వలపు (డి); 2. ఇబ్బంది (ఎ), ఇరుకైనది (బి); 3. అసహనము (ఎ), కోపము (బి), పగ (సి), నింద (డి); 4. సమానము (ఎ), ఎదిరి (బి), సాటి (సి), జత (డి); 5. రక్షకుడు (ఎ), నియంత (బి); 6 అవమానము (ఎ), మానహాని (బి), తప్పు (సి), కపటము (డి); 7 పీలు (ఎ), టక్కు (బి), మాయ (సి); 8 రక్షకుడు లేనిది (ఎ), దిక్కుమాలినది (బి), ఆకుల మడత (సి), ఒకరకం కత్తెర (డి).

విజేతలు - మొదటి బహుమతి సి. వరసింహం, పెనుకొండ, (అనంతపురం జిల్లా); రెండవ బహుమతి, ఎల్. సత్యనారాయణ, వెంకమ్మపేట, (విజయనగరం జిల్లా); మూడవ బహుమతి అడ్డాడ శ్రీనివాసరావు, బాలాజీ నగర్, (నల్గొండ జిల్లా).

ముఖచిత్రవ్యాఖ్య-విజేతలు- ఎవరూ లేరు.

పాఠకుల అభిప్రాయాలు - రెండవ బహుమతి బిక్కునూరి రాజేశ్వర్, పొన్కల్, (ఆదిలాబాద్ జిల్లా); మూడవ బహుమతి జె రాములు, ధన్వాడ, (మహబూబ్‌నగర్ జిల్లా)

మీరైతే...?-మొదటి బహుమతి - కర్రి క్రిష్ణమ్మ, వీరఘట్టం, (శ్రీకాకుళంజిల్లా); రెండవ బహుమతి. కోరాడ దుర్గారావు, పెంటనాగుల వలస, (శ్రీకాకుళం జిల్లా); మూడవ బహుమతి. భమిడిపాటి అప్పల నరసింహులు, నరసన్నపేట, (శ్రీకాకుళం జిల్లా).

(58వ పేజీ తరువాయి)

భగ్నమైన, ముక్కవోయిన సాలగ్రామము లను పూజించకూడదు. నారసింహ, పాతాళ నారసింహ, గండభేరుండ, మహాజ్వాలా మొదలైనవాటిని న్యాసులు, బ్రహ్మ చారులు పూజించాలి. విష్ణు, సీతారామ, గోపాలవంటి శాంతమూర్తులనే గృహస్థులు పూజించుకోవాలంటారు. పరిమాణాన్నిబట్టి కూడా పూజార్హతను నిర్ణయించుకుంటారు. సాధారణంగా ఇవి ప్రతీ గృహంలోను వంశ పారంపర్యంగా సంక్రమిస్తూంటాయి. సాలగ్రామ శిలామహాత్యం గురించి వేరే చెప్పక్కర్లేదు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వరునికి, మంత్రాలయంలో శ్రీరాఘవేంద్ర స్వామికి అంతటి మహిమ, అంతటి జనాకర్షణ ఉండడానికి కారణం అక్కడ ఉండే సాలగ్రామాలు అంటారు. సాలగ్రామాన్ని పూజిస్తే ఎంత పుణ్యం లభిస్తుందో దాని దానంవలన కూడా అంతటి ఫలం లభిస్తుందంటారు.

—శాదూరి

"పరమపురుషుని ఆకర్షించునది ఆత్మసౌందర్యమగు తపస్సు."

వినోదమ్

తెలుగు మాస పత్రికకు

అన్ని గ్రామాలలోనూ, పట్టణాలలోనూ

సమర్థవంతులైన ఏజంట్లు కావాలి!

ఏజన్సీ వివరాలకు
వెంటనే వ్రాయండి.

సర్క్యులేషన్ మేనేజర్

వినోదమ్

9, దేశికా రోడ్డు, మైలాపూరు,
మద్రాసు-600004.

EDITED, PRINTED AND PUBLISHED BY K V GOVINDA RAO
AT No 9 DESIKA ROAD MYLAPORE MADRAS-600 004 (INDIA)
PRINTED AT
Desh Publications (P) Ltd Madras-14 (Ph · 848084,